స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 58 | శుక్రవారం, 17 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 58 | FRIDAY, JULY 17, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## అంగన్‌వాడీల్లో వెలుగులు

- ఆరు నెలల్లో 9,800 కేంద్రాలకు విద్యుత్
- ప్రజా ప్రభుత్వం చొరవతో 90 శాతం కేంద్రాల్లో విద్యుదీకరణ
- త్వరలోనే నూరు శాతం లక్ష్యం
- చిన్నారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి సీతక్క

2





## ప్రాణహితకు
# మళ్లీ ప్రాణం పోస్తాం

- సీతారామ, సీతమ్మసాగర్, దేవాదుల ప్రాజెక్టులు పూర్తి
- ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలే లక్ష్యం
- సాగునీటి రంగంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం
- అడ్డంకులన్నీ తొలగించి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం
- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం, (వార్త వేదిక సూర్య):

తెలంగాణ రైతాంగ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సాగునీటి రంగంలో చారిత్రాత్మక నిర్ణ యాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫ రాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మ సాగర్ ప్రాజెక్టు, దేవాదుల ఎత్తిపోతల పథకా లను ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేసి రైతుల కలలను సాకారం చేస్తామని ఆయన ప్రకటించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స త్తుపల్లి టన్నెల్ వద్ద సీతారామ ప్రాజెక్టు పనుల ను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో కలిసి పరిశీలించిన అనంతరం జరిగిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి ఈ ప్రకటన చేశారు. దివంగత ముఖ్యమంత్రి డా క్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి ప్రారంభించిన డాక్ట ర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రాణహిత‘చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టును మళ్లీ పట్టాలెక్కిం చేందుకు తెలంగాణ ప్రభుత్వం వేగంగా అడుగులు వే స్తోందని మంత్రి తెలిపారు. సీతమ్మసాగర్ ప్రా జెక్టుకు గత ప్రభుత్వం అవసరమైన పర్యావర ణ అనుమతులు లేకుండానే పనులు ప్రారం భించడంతో న్యాయపరమైన సమస్యలు తలె త్తాయని మంత్రి గుర్తు చేశారు. ప్రస్తుతం సు ప్రీంకోర్టులో ప్రభుత్వం సమర్థంగా పోరాడు తోందని, అవసరమైన అన్ని కేంద్ర అనుమతు లు సాధించి చట్టబద్ధంగా పనులు పూర్తి చేస్తా మని చెప్పారు. సీతారామ ప్రాజెక్టుకు అవసర మైన 67 టీఎంసీల గోదావరి జలాల వినియో గానికి కేంద్ర జల సంఘం తుది అనుమతి ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ గొప్ప విజయమని మంత్రి పేర్కొన్నారు. దీంతో ప్రాజెక్టు పూర్తి మరింత వేగవంతం కానుందని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రతి సాగుభూమికి గోదావరి జలాలు అందించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోం దని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. భూసేక రణ, పర్యావరణ అనుమతులు, సాంకేతిక అం శాలన్నింటినీ వేగంగా పరిష్కరించి ప్రాజెక్టుల ను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మిగతా 2లో..

## ఉన్నత విద్యాసంస్థల్లో వివక్షకు
# చరమగీతం

- ‘రోహిత్ వేముల చట్టం’కు వేగం
- ఆనాటి హామీని నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- సమగ్ర ముసాయిదా నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలోని ఉన్నత విద్యాసంస్థల్లో విద్యా ర్థులపై గుర్తింపు ఆధారిత వివక్షకు శాశ్వతం గా అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకొస్తున్న ‘రోహిత్ వేముల తెలంగాణ (ఉ న్నత విద్యలో గుర్తింపు ఆధారిత వివక్ష నివార ణ) బిల్లు–2026’ రూపకల్పన ప్రక్రియకు వే గం పెరిగింది. ఈ బిల్లుపై ఏర్పాటైన క్యాబినెట్ సబ్ కమిటీ తొలి కీలక సమావేశం గురువారం రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగింది. సమావే శానికి కమిటీ సభ్యులు, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. విద్యాసంస్థ ల్లో వివక్షకు పూర్తిస్థాయిలో చరమగీతం పా డేలా చట్టాన్ని అత్యంత పటిష్టంగా రూపొంది స్తామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హైదరాబాద్ సెం ట్రల్ యూనివర్సిటీలో జరిగిన రోహిత్ వేము ల విషాద ఘటన దేశాన్ని కదిలించిందని గు ర్తు చేశారు. ఆనాడు విద్యార్థులకు అండగా ని లిచి కాంగ్రెస్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున పోరా టం చేశామని, తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విశ్వవిద్యాల యాల్లో ఎలాంటి వివక్షకు తావులేని విద్యా వి ధానాన్ని తీసుకొస్తామని ఇచ్చిన హామీని ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్ర భుత్వం ఇప్పుడు నెరవేర్చుతోందన్నారు. సమా జంలో ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో జీవించా లన్న సంకల్పంతోనే ఈ చట్టాన్ని రూపొందిస్తు న్నామని, వివక్ష కారణంగా ఇకపై ఎవరూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఉండకూడద ని స్పష్టం చేశారు. మిగతా 2లో..





## గోల్కొండ జగదాంబ అమ్మవారికి తొలి బోనం సమర్పణ

- అంగరంగ వైభవంగా ప్రారంభమైన బోనాల ఉత్సవాలు
- ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్
- అనంతరం ప్రత్యేక పూజలు
- వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షించిన మంత్రి సురేఖ

హైదరాబాద్, జూలై16 (వార్త వేదిక సూర్య):

గోల్కొండ కోట జగదాంబిక అమ్మవా రి బోనాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించు కుని హైదరాబాద్‌లోని లంగర్ హౌజ్ చౌర స్తాలో నిర్వహించిన కార్యక్రమంలో అట వీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఉత్సవ వేదిక వద్దకు చేరుకున్న మంత్రిగారికి అర్చకులు మంత్రోచ్ఛారణలతో మిగతా 2లో..

## భవిష్యత్తులో వీజీఎఫ్ విప్లవం

- పీపీపీ ప్రాజెక్టులతోనే వేగంగా అభివృద్ధి
- ప్రతీ ప్రభుత్వ శాఖకూ ఓ ఫైనాన్షియల్ ప్లాన్
- నిరర్థకంగా ఉన్న ప్రభుత్వ ఆస్తుల సద్వినియోగం
- మెడికల్ కాలేజీల నిర్మాణంలో పీపీపీ విధానంపై కేంద్రం ప్రశంసలు
- పీపీపీ‘వీజీఎఫ్ పాలసీ 1.0 మార్గదర్శకాలు త్వరలో విడుదల
- పీపీపీ ప్రాజెక్టులు, పీపీపీ విధానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



అమరావతి, (వార్త వేదిక సూర్య):

భవిష్యత్తులో వయబిలిటీ గ్యాప్ ఫం డింగ్‌తో కూడిన ప్రాజెక్టులే కీలకంగా మా రనున్నాయని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గతంలో ఆర్థిక సంస్కరణలు, ప్రస్తుతం మౌలిక సదు పాయాల విప్లవం దేశంలో నడుస్తోందని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం తోనే వివిధ రంగాల్లో ప్రాజె క్టులు చేపట్టి వేగంగా అభివృ ద్ధి చేసేందుకు అవకాశం ఉం టుందని సీఎం అన్నారు. రా ష్ట్రంలో పీపీపీ కింద చేపట్టిన ప్రాజెక్టులు, ప్రభుత్వం చేస్తు న్న వ్యయం తదితర అంశాల పై గురువారం ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం పోర్టులు, షిప్ యార్డులు, ఎయిర్ పోర్టు లు, పర్యాటక ప్రాజెక్టులు సహా మొత్తం 260 ప్రాజెక్టులను పీపీపీ కింద చేపట్టిన ట్టు ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు ముఖ్య మంత్రికి వివరించారు. పరిశ్రమలు, మౌ లిక కసదుపాయాలు, పురపాలక, టూరి జం, వైద్య మిగతా 2లో..



## జగన్నాథ రథయాత్రలో అపశృతి

- తొక్కిసలాటలో ఊపిరాడక ఇద్దరు మృతి.. వందలాది మందికి పైగా భక్తులకు గాయాలు

2లో..





## కాంగ్రెస్ ప్రభుత్వంలో
# కోతలు.. వాతలు

2లో..

- కరెంట్ లేక అల్లాడుతుంటే పట్టించుకోరా
- కరెంట్ ఇవ్వకపోగా.. భూములపై ట్యాక్స్ వేస్తారా?
- రిటైర్డ్ ఇంజనీర్లు సలహాలు ఇస్తే బెదిరింపులా?
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు



## ఎల్‌నినో సవాళ్లకు
# సర్వం సన్నద్ధం

- రైతులకు శాస్త్రీయ కార్యాచరణ ప్రణాళిక
- ఇరాన్ ప్రతినిధి బృందంతో సహకార రంగంపై చర్చలు

హైదరాబాద్, జూలై 16 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో ఎల్–నినో ప్రభావంతో తలెత్తే వర్షాభావ పరిస్థితులను సమర్థవం తంగా ఎదుర్కొని రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయ అధ్యయ నం ఆధారంగా రూపొందించిన రాష్ట్రస్థాయి ఎల్–నినో కంటింజెన్సీ ప్లాన్– 2026 (వానాకాలం)ను వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత–జౌళి శాఖ ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం మిగతా 2లో..

# యుకెతో వాణిజ్యానికి కొత్త ఊపు

- తెలంగాణ ఎగుమతులు భారీగా పెంచుతాం
- సీఈటీఏ ఒప్పందంతో రాష్ట్ర పరిశ్రమలకు స్వర్ణావకాశం
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- యుకె ప్రతినిధి బృందంతో భేటీ
- స్థానిక పరిశ్రమలకు అవగాహన కార్యక్రమాలకు ఆదేశం



హైదరాబాద్, జూలై 16 (వార్త వేదిక సూర్య)

భారత్–యునైటెడ్ కింగ్‌డమ్ మధ్య అమల్లోకి వచ్చిన సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒ ప్పందం (సీఈటీఏ) ద్వారా తెలంగాణ గరి ష్ఠ ప్రయోజనం పొందేలా ప్రభుత్వం కార్యా చరణ రూపొందిస్తున్నట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ ఒప్పందంతో భారతదేశం నుంచి యుకె కు ఎగుమతి అయ్యే 99 శాతం పారిశ్రామిక ఉత్పత్తులపై సుంకాలు తొలగించబడటం రాష్ట్ర పరిశ్రమలకు కొత్త అవకాశాలను తెరు స్తుందని పేర్కొన్నారు. గురువారం సచివాల యంలో యుకె డిప్యూటీ ట్రేడ్ కమిషనర్ (ద క్షిణాసియా) చంద్రు కె.అయ్యర్ నేతృత్వం లోని ప్రతినిధి బృందంతో మంత్రి సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో పాటు పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మా ట్లాడుతూ, సీఈటీఏ అమలుతో భారత్– యుకె మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం గణనీయంగా పెరుగుతుందని, రూ.3.25 లక్షల కోట్ల విలువైన వాణిజ్యానికి అవకాశా లు ఏర్పడతాయని చెప్పారు. ప్రస్తుతం తెలం గాణ నుంచి యుకెకు సుమారు రూ.3,553 కోట్ల విలువైన ఎగుమతులు మాత్రమే జరు గుతున్నప్పటికీ, కొత్త ఒప్పందంతో ఈ ఎగు మతులను భారీగా పెంచుకునే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక ఉత్ప త్తి, లైఫ్ సైన్సెస్, ఫార్మా, ఐటీ, సెమికం డక్టర్లు, ఎలక్ట్రానిక్స్, చిప్ డిజైన్, ఏవియేషన్, రక్షణ రంగాల్లో ప్రపంచ స్థాయి పెట్టుబడు లకు అనుకూల వాతావరణం నెలకొల్పామ ని, యుకె పారిశ్రామికవేత్తలు ఈ అవకా శాలను సద్వినియోగం చేసుకోవాలని ఆహ్వా నించారు. దేశ ఫార్మా ఉత్పత్తుల్లో 40 శాతం, వ్యాక్సిన్ ఎగుమతుల్లో 30 శాతం తెలంగాణ నుంచే జరుగుతున్నాయని మంత్రి తెలిపా రు. విమానయాన రంగానికి అవసరమైన అత్యాధునిక విడిభాగాల తయారీలో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. ప్ర పంచ ప్రఖ్యాత ఎయిర్‌బస్, బోయింగ్, రో ల్స్‌రాయిస్, ప్రాట్ అండ్ మిగతా 2లో..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 58 శుక్రవారం 17 జులై, 2026

## జగన్నాథ రథయాత్రలో అపశృతి

పూరీ, జులై16 (వార్త వేదిక సూర్య):

ఒడిశాలోని పూరీ జగన్నాథ రథయాత్రలో అపశ్రుతి చోటుచేసుకుంది. గ్రాండ్ రోడ్డులో రద్దీ విపరీతంగా పెరగడంతో తొక్కిసలాట తరహా పరిస్థితి నెలకొంది. ఈ ఘటనలో ఒకరు మరణించగా 100 మందికి పైగా గాయపడ్డారు. వెంటనే స్పందించిన సిబ్బంది క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. జాతీయ విడియా కథనాల ప్రకారం, రద్దీ విపరీతంగా పెరగడంతో ఓ వ్యక్తికి ఊపిరాడక స్పృహ తప్పిపోయినట్టు తెలిసింది. వెంటనే ఆ వ్యక్తిని పూరీ జిల్లా ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతడు మృతి చెందినట్టు వైద్యులు ప్రకటించారు అయితే, ఈ విషయంపై అధికారులు ఇంకా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. మరోవైపు, రద్దీ ఎక్కువైన ప్రాంతంలోని మిగిలిన వారిని సహాయక సిబ్బమది తక్షణం తరలించారు. సుమారు 120 మందిని ఆసుపత్రిలో చేర్చినట్టు తెలుస్తోంది. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటన నేపథ్యంలో రద్దీ నియంత్రణకు అధికారులు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టినట్టు సమాచారం. ప్రపంచప్రఖ్యాతి గాంచిన పూరీ జగన్నాథుడి రథయాత్ర లక్షల మంది భక్తుల మధ్య గురువారం ప్రారంభమైన విషయం తెలిసిందే.

## ఎల్‌నినో సవాళ్లకు సన్నద్ధం

(మొదటి పేజీ తరువాయి)

సచివాలయంలో విడుదల చేశా రు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఇక్రిశాట్, సీఆర్ఐడీఏ, భారత వాతావరణ శాఖ, వ్యవసాయ, ఉద్యాన శాఖల శాస్త్రవేత్తలు, నిపుణుల సహకారంతో ఈ ప్రణాళికను రూపొందించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రాన్ని భౌగోళిక, వాతావరణ, నేలల స్వభావాన్ని బట్టి మూడు వ్యవసాయ ప్రాంతాలుగా విభజించి, జిల్లా, మండలాల వారీగా వర్షపాతం లోటు, రానున్న రెండు నుంచి మూడు వారాల వాతావరణ అంచనాలు, భూగర్భ జలాల లభ్యత, సాగునీటి ప్రాజె క్టుల్లో నీటి నిల్వలు, 18 ప్రధాన పంటలకు సంబంధించిన సాగు మార్గదర్శకాలు, ప్రత్యా మ్నాయ పంటల వివరాలను ప్రణాళికలో పొందుపరిచినట్లు వెల్లడించారు. భారత వాతావరణ శాఖ నుంచి అందే రోజువారీ, వారంవారీ, నెలవారీ సమాచారాన్ని అన్ని శాఖలతో పంచుకుని రైతులకు సకాలంలో సూచనలు అందించాలని అధికారులను ఆదే శించారు. ప్రస్తుతం పొడి వాతావరణం మరి కొంత కాలం కొనసాగే అవకాశం ఉన్నందున ఇప్పటికే సాగులో ఉన్న పంటల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. బోర్‌వెల్‌లపై ఆధారపడి వరి సాగు చేయడం కంటే తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలు, ఉద్యాన పంటలు, కూరగాయల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని రైతులకు సూచించారు. జిల్లా కలెక్టర్లు ఈ కార్యాచరణ ప్రణాళికను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లి ప్రతి రైతుకు అవగాహన కల్పించాలని, ప్రాజెక్టుల వారీగా నీటి లభ్యత వివరాలను రైతులకు అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా, రాష్ట్ర వ్యవసా య, సహకార రంగం పనితీరును అధ్యయ నం చేసేందుకు వచ్చిన ఇరాన్ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు, గనులు మరియు భూగర్భ శాఖ మం త్రి వివేక్ వెంకటస్వామి కలిసి సచివాలయం లో సమావేశమయ్యారు.

# భవిష్యత్తులో వీజీఎఫ్ విప్లవం

(మొదటి పేజీ తరువాయి)



కళాశాలలు, రహదారులు, సౌర విద్యుత్ లాంటి రంగా ల్లో రూ.1,23,229 కోట్ల విలువైన ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. దీనిపై స్పందిం చిన సీఎం అన్ని పీపీపీ ప్రాజెక్టులనూ సస్టెయినబుల్ మోడల్‌లో అభివృద్ధి చేయాలని... ప్రతీ ప్రాజెక్టు వద్దా ఆర్థిక కార్యకలాపాలకు అవకాశం ఉండేలా చూడా లని స్పష్టం చేశారు. వివిధ ప్రాజెక్టులకు కేంద్రం ఇచ్చే అర్బన్ ఛాలెంజ్ ఫండ్ లాంటి వాటిని కూడా సమర్ధంగా వినియోగించుకోవాలని అన్నారు. పోర్టు లు, ఎయిర్ పోర్టులు, మౌలిక సదుపాయాల ప్రాజె క్టులను సమర్ధంగా నడిపేందుకు అవసరమైన మెకా నిజమ్ సిద్ధం చేయాలని సూచించారు. కోస్టల్ టూరిజం ప్రాజెక్టుల్లో స్థానిక మత్స్యకారులను కూడా భాగస్వాములను చేసి వారికి ప్రయోజనాలు కలిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 21 ప్రధాన దేవాలయాల వద్ద పబ్లిక్ టచ్ పాయింట్ల వద్ద మెరుగైన మౌలిక సదుపాయా లు, ఆర్థిక కార్యకలాపాలకు అవకాశాలు కల్పించాలన్నారు. విజయవాడ, తిరుపతిలోని వేస్ట్ టూ ఎనర్జీ ప్లాం ట్లకు రూ.178 కోట్ల వీజీఎఫ్‌ను కేంద్రం ఇస్తోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మెడికల్ కాలేజీలకు రూ.1,468 కోట్ల వీజీఎఫ్ రానుందని.. ఈ ప్రాజెక్టులు చేపట్టిన విధానంపై కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగం ప్రశంసించిందని అధికారులు తెలిపారు. వచ్చే కేబినెట్‌కు నూతన విధానం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం'వీజీఎఫ్ పాలసీ 1.0 ను వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చకు పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీనికి సంబం ధించి త్వరలోనే మార్గదర్శకాలు విడుదల చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమ లు చేస్తున్న వేర్వేరు విధానాలను కూడా అధ్యయనం చేయాల్సిందిగా సూచించారు. 2047 స్వర్ణాంధ్ర లక్ష్యాల మేరకు ప్రతీ ఏటా పీపీపీ కింద రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అధికారులు అంచనా వేశారు. రాష్ట్రంలోని విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లలో పెద్దఎత్తున మౌలిక సదు పాయాల ప్రాజెక్టుల కింద వీటిని చేపట్టాల్సి రావొచ్చ ని సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం స్వర్ణాంధ్ర విజన్ మైక్రో, మ్యాక్రో లక్ష్యాలకు అనుగు ణంగా ప్రాజెక్టులు చేపట్టాలని అన్నారు. ఎప్పటికప్పు డు లోటుపాట్లను సరిదిద్దుకుంటూ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. భవిష్యత్తులో పరిశ్రమలకు సరఫరా చేసే నీటి ద్వారా జలవనరుల శాఖకు ఆదాయం వస్తుందని... సాగునీటి సంఘాలు కూడా ఈ ప్రక్రియలో కీలకంగా ఉంటాయన్నారు. ప్రతీ ప్రభుత్వ శాఖ ఫైనాన్షియల్ ప్లాన్ ను తయారు చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికల ద్వారా ఆదాయ మార్గాలను నిర్దేశించుకోవాలన్నారు. ప్రభుత్వ శాఖలు పెట్టుబడి దారుల నుంచి విశ్వాసాన్ని కలిగించేలా పీపీపీ ప్రాజెక్టులను చేపట్టాలని సీఎం సూచించారు. ఏ రంగమైనా ఏపీకి ఫస్ట్ మవర్ అడ్వాంటేజి రావాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ఆస్తుల సద్వినియోగంప్రభుత్వం వద్ద నిరర్థకంగా ఉన్న ఆస్తులను అవకాశాలుగా మలచుకోవాలని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని అన్ని బస్టాండ్ల వద్ద ప్రభుత్వానికి ఉన్న భూములను వాణిజ్య పరంగా వినియోగించుకునే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పంప్డ్ స్టోరేజీ, సౌరవిద్యుత్ ప్రాజెక్టులు కూడా పీపీపీ కింద చేపట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గనులు, నెడ్ క్యాప్, పర్యాటకం, లాజిస్టిక్స్ రంగాల్లో భారీగా ఆ దాయాన్ని ఆర్జించే అవకాశం ఉందని సీఎం అన్నా రు. రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడె న్షియల్ హాస్టళ్లలో ఉన్న విద్యార్థుల సంఖ్యను రెట్టిం పు చేసేందుకు ఆలోచన చేస్తున్నామని.. పట్టణ ప్రాం తాల్లో రహదారులకు సమీపంలోనే మినీ టౌన్‌షిప్‌లా రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేసేందుకు అవసర మైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు. బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులను నైపుణ్యం ఉన్న మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. ఐఐటీ, ఐఐఎం లాంటి ప్రతి ష్టాత్మక విద్యా సంస్థల్లోనూ చదివేలా వీరిని తీర్చి ది ద్దాలన్నారు. ఈ సమీక్షకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యా వుల కేశవ్, ఆ శాఖ ఉన్నతాధికారులు పీయష్ కు మార్, వి.వినయ్ చంద్, రోనాల్డ్ రోస్, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, ఐఅండ్ ఐ శాఖ ప్రత్యేక ప్రధాన

# కాంగ్రెస్ ప్రభుత్వంలో కోతలు, వాతలు

హైదరాబాద్, జూలై16 (వార్త వేదిక సూర్య):

రిటైర్డ్ ఇంజినీర్లు, తెలంగాణ సాగునీటి పారుదల శాఖ మేడిగడ్డ గేట్లు మయకుండా కన్నెపల్లి గేట్లు ఎత్తొచ్చని చెప్తే.. ఆ నీళ్లు ఎత్తొచ్చని చెప్పిన ఇంజినీర్లను జైళ్లలో పెడతమని, బెల్ట్‌తో కొడ్తమని రాజకీయాలు చేస్తున్నది విరని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, బీఆరఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఫైర్ అయ్యారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు నీరందంచండి..కరెంట్ ఇవ్వండి..విద్యుత్ సామర్థ్యం ఉన్నది.. విద్యుత్ ప్లాంట్లు ఉన్నయి. బొగ్గు లేక విద్యుత్ ఉత్పత్తి ఆగిపోయింది. దృష్టి పెట్టండి అని ప్రభుత్వాన్ని ముల్లు క్రటె పెట్టి నిద్రలేపుతున్నాం. వికు విషయాలు చెబుతున్నమన్నారు. రాజకీయాలు చేయడం విరు మానండి.. విద్యుత్ ఉత్పత్తి పెంచండి.. రైతులకు నాణ్యమైన కరెంట్ ఇవ్వండని ప్రభుత్వానికి హరీశ్



రావు సూచించారు.. రైతులకు కరెంట్ ఇవ్వకపోగా ఇప్పుడు భూములపై ట్యాక్స్ చేస్తారట. కవిషన్ల కోసం గ్రీన్ ఎనర్జీ పాలసీని నిలిపేశారు. నాణ్యమైన బొగ్గును వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలన్నారు. దేవాదులకు నీళ్లు అందడానికి కారణం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో కోతలు'వాతలు తప్ప ఏవి లేవన్నారు. రైతులకు కరెంట్ ఇవ్వకపోగా ఇప్పుడు భూములపై ట్యాక్స్ వేస్తారట. రైతులకు నీళ్లు ఇవ్వమంటే రక్తం పారిస్తామంటున్నారు. రెండు పంటలకు బోనస్ ఎగ్గొట్టారు. విద్యుత్ కోసం రైతులు ధర్నాలు చేస్తున్నారు. విద్యుత్ సామర్థ్యం ఉన్నా ఉత్పత్తి చేయలేకపోతున్నారు. 7,180 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉంటే 3100 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారు. రిజర్వాయర్లలో నీటి నిల్వ సామర్థ్యం 33 శాతం మాత్రమే. ఎల్‌నినో వస్తుందని తెలిసినా ముందస్తు ప్రణాళిక లేదు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పారిశ్రామిక వేత్తలు, ప్రజలపై భారం పడుతోందన్నారు.

# ప్రాణహితకు మళ్లీ ప్రాణం పోస్తాం

(మొదటి పేజీ తరువాయి)

బ్యారేజీల పునరుద్ధరణ జాతీయ డ్యామ్ భద్రతా సంస్థ సూచనల మేరకు అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో కొనసాగుతోందని మంత్రి తెలిపారు. అన్ని పరీక్షలు పూర్తయి భద్రతా ధ్రువీకరణ లభించిన తర్వాతే బ్యారేజీలను తిరిగి వినియోగంలోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. కాళేశ్వరం బ్యారేజీల్లో నీరు నిల్వ చేయకుండానే తెలంగాణ రైతులు రికార్డు స్థాయిలో పంట పండించారని మంత్రి తెలిపారు. యాసంగి సీజన్‌లో సుమారు 82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి దాదాపు రూ.19 వేల కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు ద్వారా రైతులకు దాదాపు రూ.80 వేల కోట్లకు పైగా నేరుగా చెల్లించినట్లు వెల్లడించారు.నీటిపారుదల శాఖలో వెయ్యికి పైగా ఇంజినీర్ల నియామకం, దాదాపు 1,800 మంది ఫీల్డ్ సిబ్బంది నియామకం, పెండింగ్ పదోన్నతుల మంజూరు వంటి చర్యలతో శాఖకు కొత్త ఊపు తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. రైతుల శాశ్వత ప్రయోజనాల కోసం, ప్రజల భద్రత కోసం, శాస్త్రీయ ప్రమాణాల ఆధారంగానే ప్రతి సాగునీటి ప్రాజెక్టును పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు

# అంగన్‌వాడీల్లో వెలుగులు..

- ఆరు నెలల్లో 9,800 కేంద్రాలకు విద్యుత్
- ప్రజా ప్రభుత్వం చొరవతో 90 శాతం కేంద్రాల్లో విద్యుదీకరణ
- త్వరలోనే నూరు శాతం లక్ష్యం
- చిన్నారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి సీతక్క

హైదరాబాద్, జూలై 16 ( వార్తా వేదిక సూర్య )

రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రజా ప్రభుత్వం వేగం పెంచింది. మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క చొరవతో గత ఆరు నెలల్లోనే 9,800 అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్తగా విద్యుత్ సౌకర్యం కల్పించారు. రాష్ట్రంలోని మొత్తం 35,781 అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రస్తుతం 32,109 కేంద్రాలకు విద్యుత్ అందుబాటులోకి రావడంతో దాదాపు 90 శాతం కేంద్రాలు విద్యుదీకరణ పూర్తిచేసుకున్నాయి. మిగిలిన కేంద్రాలకు కూడా త్వరలోనే విద్యుత్ సౌకర్యం కల్పించి నూరు శాతం లక్ష్యాన్ని చేరుకుంటామని మంత్రి సీతక్క ప్రకటించారు. గతంలో దాదాపు 40 శాతం అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం లేక చిన్నారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి తెలిపారు. ఫ్యాన్లు, లైట్లు లేక వేసవిలో ఉక్కపోత, చీకటి గదుల్లో పిల్లలను ఉంచాల్సిన పరిస్థితులు నెలకొనడంతో పాటు డిజిటల్ బోధన కూడా దెబ్బతిందన్నారు. ఈ సమస్యను గుర్తించి అంగన్‌వాడీలకు ప్రభుత్వ విద్యాసంస్థల మాదిరిగానే ఉచిత విద్యుత్ అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలిపిందన్నారు. అనంతరం విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకుంటూ పెండింగ్ కనెక్షన్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసినట్లు వెల్లడించారు. చిన్నారుల భవిష్యత్‌కు పునాది అంగన్‌వాడీ కేంద్రాలేనని, వారికి సురక్షితమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. గత ప్రభుత్వం బంగారు తెలంగాణ పేరుతో ప్రచారం చేసుకుందని, కానీ వేలాది అంగన్‌వాడీ కేంద్రాలకు కనీస విద్యుత్ సౌకర్యం కూడా కల్పించలేకపోయిందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మాటలతో కాకుండా చేతలతో చిన్నారుల కేంద్రాల్లో వెలుగులు నింపుతోందని, త్వరలోనే రాష్ట్రంలోని ప్రతి అంగన్‌వాడీ కేంద్రాన్ని విద్యుదీకరించి నూరు శాతం లక్ష్యాన్ని సాధిస్తామని మంత్రి స్పష్టం చేశారు.







## విద్యాసంస్థల్లో వివక్షకు చరమగీతం

(మొదటి పేజీ తరువాయి)

బిల్లు రూపకల్పనను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించిన భట్టి విక్రమార్క, సమగ్ర విధివిధానాలతో కూడిన ప్రాథమిక ముసాయిదా నివేదికను వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక అధికారుల కమిటీని ఏర్పాటు చేయాలని, కర్ణాటకలో జరుగుతున్న చట్ట రూపకల్పన ప్రక్రియను అధ్యయనం చేసి ఉత్తమ విధానాలను అనుసరించాలని చెప్పారు. ప్రజాస్వామ్యబద్ధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, నిపుణుల సూచనలను పరిగణనలోకి తీసుకుని బిల్లును తుది రూపు దిద్దనున్నట్లు తెలిపారు. క్యాబినెట్ సబ్ కమిటీ ఆమోదం అనంతరం ఈ చారిత్రాత్మక బిల్లును త్వరలోనే రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెడతామని వెల్లడించారు. చట్టం న్యాయపరంగా ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు సుప్రీంకోర్టు న్యాయవాది, సామాజిక కార్యకర్త దిశా వాడేకర్‌ను ప్రత్యేక ఆహ్వానితురాలిగా సమావేశానికి ఆహ్వానించినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. కొలంబియాలా స్కూల్‌లో ఎల్ఎల్ఎమ్ పూర్తి చేసిన ఆమె నైపుణ్యం చట్టాన్ని సమగ్రంగా, లోపరహితంగా రూపొందించడంలో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా ఉన్నత విద్యాసంస్థల్లో సమానత్వం, ఆత్మగౌరవం, వివక్ష రహిత విద్యా వాతావరణానికి ప్రభుత్వం బలమైన భరోసా కల్పించనున్నట్లు స్పష్టం చేశారు.

## యుకెతో వాణిజ్యానికి కొత్త ఊపు

(మొదటి పేజీ తరువాయి)

విట్నీ, డసో సంస్థలకు అవసరమైన విడిభాగాల తయారీ, మరమ్మతు కేంద్రాలు హైదరాబాద్‌లో ఉన్నాయని, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, సఫ్రాన్ వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాయని వివరించారు. అలాగే ఫార్చ్యూన్–500 కంపెనీలతో సహా 450కు పైగా గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) హైదరాబాద్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. సీఈటీఏ ద్వారా లభించే అవకాశాలపై స్థానిక పారిశ్రామికవేత్తలకు విస్తృత అవగాహన కల్పించాలని పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణ ఆదిత్యను మంత్రి ఆదేశించారు. యుకెకు ఎగుమతి చేయగల ఉత్పత్తుల తయారీపై పరిశ్రమలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని సూచించారు. యుకె నుంచి భారత్‌కు వచ్చే మేయర్ల ప్రతినిధి బృందం హైదరాబాద్‌ను కూడా సందర్శించేలా చర్యలు తీసుకోవాలని చంద్రు కె. అయ్యర్‌ను కోరారు. ఇదే సందర్భంగా అధికారులతో కలిసి యునైటెడ్ కింగ్‌డమ్‌ను సందర్శించి అక్కడి పారిశ్రామిక, వాణిజ్య వ్యవస్థను పరిశీలించాలని చంద్రు కె. అయ్యర్ మంత్రి శ్రీధర్ బాబును ఆహ్వానించారు. ఈ సమావేశంలో యుకె ప్రతినిధులు సిద్ధార్థ్ విశ్వనాథన్, నళిని రఘురామన్, ప్రవీణ్ పద్మనాభన్‌తో పాటు పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గోల్కొండ జగదాంబ అమ్మవారికి తొలి బోనం సమర్పణ

(మొదటి పేజీ తరువాయి)

పూర్ణకుంభ స్వాగతం పలికారు. హైదరాబాద్ ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో కలిసి మంత్రి సురేఖ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. బోనాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని డప్పు చప్పుళ్ళు, పోతురాజుల విన్యాసాలు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనల నడుమ శివసత్తులతో కలిసి అమ్మవారికి తొలి బోనం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. సాంస్కృతిక కళాకారుల కోరిక మేరకు మంత్రి సురేఖ ఈరగోల చేతిలో ధరించి, వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా సాంస్కృతిక శాఖ రూపొందించిన ఆషాడ బోనాల ఉత్సవాల బుక్ లెట్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో కలిసి మంత్రి సురేఖ ఆవిష్కరించారు. జగదాంబిక ఆలయ కమిటీకి ప్రభుత్వం తరఫున రూ. 11 లక్షల చెక్కును ఇరువురు మంత్రులు కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎంపి మధుయాష్కి గౌడ్, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరక్టర్ హనుమంతరావు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, సాంస్కృతిక శాఖ డైరక్టర్ ఏనుగు నర్సింహా రెడ్డి, గోల్కొండ జగదాంబిక ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల చంద్రశేఖర్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తోందన్నారు. డప్పు చప్పుళ్ళు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలతో హైదరాబాద్ లో పండుగ వాతావరణం నెలకొన్నదని అన్నారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారి బోనాల సమర్పణతో ఎల్ నినో ప్రభావం తగ్గి, భూతల్లి శాంతించి సమృద్ధిగా వర్షాలు కురవాలని, తెలంగాణ అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు.

## సైబర్ నేరాలే భవిష్యత్తులో అతిపెద్ద సవాల్: డీజీపీ ఆనంద్

హైదరాబాద్, జూలై16 (వార్త వేదిక సూర్య):

సైబర్ నేరాలే భవిష్యత్తులో అతిపెద్ద సవాల్ అని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. వీటిని ఇప్పుడే నియంత్రించక పోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. సైబర్ మోసాలతో కుటుంబాలు జీవితకాల పొదుపు కోల్పోతున్నారని పేర్కొన్నారు. గురువారం డీజీపీ కార్యాలయంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితీరుపై ఆయన సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఎఐ ఆధారిత సైబర్ కాల్ సెంటర్ పని తీరుపై ప్రశంసలు కురిపించారు. సైబర్ ల్యాబ్, ఎసఒసి , డిజిటల్ ఫోరెన్సిక్, సోషల్ విడియా యనిట్లను ఆయన పరిశీలించారు. 2025లో సైబర్ మోసాల వల్ల రూ.1,524 కోట్ల ఆర్థిక నష్టం జరిగిందని వివరించారు. అయితే 2024తో పోలిస్తే నష్టాల్లో 20శాతం తగ్గుదల నమోదు అయిందని చెప్పారు. దేశవ్యాప్తంగా నమోదైన సైబర్ ఎఫఐఆర్‌లలో 44 శాతం తెలంగాణలోనే నమోదు అయిందని చెప్పారు. రూ.255 కోట్ల నుంచి రూ.279 కోట్లకు బాధితుల నిధుల రక్షణ పెరిగిందని అన్నారు. ప్రతి నాలుగు ప్రధాన నేరాల ఎఫఐఆర్‌లలో ఒకటి సైబర్ నేరానిదే అని స్పష్టం చేశారు. ఎఐ, డేటా అనలిటిక్స్‌తో సైబర్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆయన ఆదేశించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930కు కాల్ చేయాలని బాధితులకు సూచించారు. ఓటీపీ(క్షిఖ)లు, పాస్‌వర్డ్లు, బ్యాంకు వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని ప్రజలకు డీజీపీ సి.వి.ఆనంద్ హెచ్చరించారు. సేఫ్ సిటీతో హైదరాబాద్‌కు మరింత భద్రత ఉంటుందని డీజీపీ సి.వి.ఆనంద్ తెలిపారు.






## ఆర్‌జీఐ పోలీస్ స్టేషన్ నుంచి కొత్వాల్‌గూడ వెళ్లే రహదారిపై భారీ గుంతలు

### - వెంటనే మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి

రాజేంద్రనగర్, జులై 16 ( వార్త వేదిక సూర్య ) :
శంషాబాద్‌లోని ఆర్‌జీఐ పోలీస్ స్టేషన్ నుంచి కొత్వాల్‌గూడ వెళ్లే రహదారిపై భారీ గుంతలు ఏర్పడి, వర్షపు నీటితో నిండిపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ వందలాది వాహనాలు ఈ రహదారిపై ప్రయాణిస్తున్నప్పటికీ, సంబంధిత అధికారులు ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టకపోవడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రహదారిని పరిశీలించి, సంబంధిత అధికారులకు వెంటనే గుంతలను పూడ్చి రహదారిని మరమ్మతు చేయాలని కోరారు. వర్షాకాలంలో ఈ గుంతల కారణంగా ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందని, అమాయక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఆలస్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో స్థానిక ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

## జగన్నాథ స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

రాజేంద్రనగర్, జులై 16 ( వార్త వేదిక సూర్య ) :



నార్సింగ్ సర్కిల్ పరిధిలోని మై హోమ్ అవతార్ గేటెడ్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన పూరి జగన్నాథ స్వామివారి రథయాత్ర మహోత్సవం, ప్రత్యేక పూజా కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పాల్గొన్ని . స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులతో కలిసి రథయాత్రలో పాల్గొని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జగన్నాథ స్వామివారి కృపతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. వ్యవసాయం, పాడి పరిశ్రమతో పాటు అన్ని రంగాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలందరూ ఆనందంగా, సుభిక్షంగా జీవించాలని, నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందేందుకు జగన్నాథ స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, జగన్నాథ స్వామివారి భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ కట్టుబడి ఉంది: బిక్షంగౌడ్

రాజేంద్రనగర్, జులై 16 ( వార్త వేదిక సూర్య ) :
చాలా ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ సంఘం నిరంతరం కృషి చేస్తోందని పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిక్షంగౌడ్ తెలిపారు. 2026-27 సంవత్సరానికి సంబంధించిన పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శివరాంపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెల్త్ కార్డులు, పీఆర్సీ, పెండింగ్ బిల్లులు వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్తున్నామని, ఒక్కో సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఒకటి, రెండు రోజుల్లో ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు అందే అవకాశం ఉందని, పీఆర్సీ ప్రకటించేందుకు కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తోందని పేర్కొన్నారు. ఈ సమస్యలపై ఉపాధ్యాయులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం బిక్షంగౌడ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య శ్రీను నాయక్ అధ్యక్షత వహించగా, పీఆర్టీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామల మహేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొనగారి కృష్ణారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు కన్నయ్య గోవర్ధన్ యాదవ్, రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు సుదర్శన్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస సాగర్, గౌరవాధ్యక్షుడు మాణిక్యం రెడ్డి, శేరిలింగంపల్లి అధ్యక్షుడు హనుమంతు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, సుధాకర్, వహీద్, కిరణ్ కుమార్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాణే ఇంజన్ వాల్యూ లిమిటెడ్ కంపెనీ లో(బ్రిక్స్ ) సదస్సు

మొయినాబాద్ మున్సిపాలిటీ జులై 16 (వార్తా వేదిక సూర్య )
రంగారెడ్డి జిల్లా మొయినబాద్ మండలం అజీజ్ నగర్ రెవెన్యూలో రాణే ఇంజన్ వాల్యూ లిమిటెడ్ కంపెనీ లో 14 దేశాల కార్మిక సంఘాల సదస్సు ( బ్రిక్స్ ) దేశాలకు సంబంధించిన సుమారు 45 మంది విదేశీ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది. ఇందులో ముఖ్యంగా కార్మికుల సామాజిక, ఆర్థిక భద్రత కోసం చర్చించడం జరిగింది. ప్రతి ఒక్క కార్మికునికి ప్రోవిడెంట్ ఫండ్ ఉండాలి, అలాగే ప్రతి కంపెనీలో కార్మికులకు రక్షణ ఉండాలి, కార్మికులు చేయలేని పనిలో మాత్రమే (ఏ ఐ ) వాడాలి అనీ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో (బి యం యస్ ) జాతీయ అధ్యక్షులు యస్ . మల్లేశం ,ఆల్ ఇండియా సంఘటన మంత్రి పి సురేంద్రన్ , (బి యం యస్ ) తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ టి రాంరెడ్డి , (బి యం యస్ ) తెలంగాణ సంఘటన మంత్రి జె రామ్మోహన్ , (బి యం యస్ ) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్ రావు , రాణే ప్లాంటెడ్ అజీజ్ నగర్ రెడ్డి కుమార్ , హెచ్ఆర్ రాణే మహేశ్వరరావు , ఎంప్లాయిస్ శ్రీరాములు , వీరేశం , మరియు ఆర్ ఈ వి ఎల్ కార్మికులు విదేశీయులు స్టాఫ్ పాల్గొన్నారు

# గోల్కొండ మహంకాళి అమ్మవారికి ప్రథమ బోనం





**ఈటల రాజేందర్, తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు..**

రాజేంద్రనగర్, జులై 16 ( వార్త వేదిక సూర్య ) :
గోల్కొండ శ్రీ జగధాంబిక మహంకాళి అమ్మవారి ప్రథమ బోనం సమర్పణ కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాల జాతరలో తొలి బోనాన్ని కుమ్మర్ల సంఘం గోల్కొండ మహంకాళి అమ్మవారికి సమర్పించడం తెలంగాణ సంప్రదాయంలో విశిష్టమైన ఆనవాయితీ అని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు. అలాగే వైరస్‌లు, అంటువ్యాధులు రాష్ట్ర ప్రజలను ఇబ్బంది పెట్టకుండా అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుతూ ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, కుమ్మర్ల సంఘం ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో అక్రమ నిర్మాణాల

# మాఫియా రాజ్యం..!

**అధికారుల అండతోనా..?**
**- అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్లు..!**
**- ప్రభుత్వానికి కోట్ల నష్టం..**
**జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్ అధికారులు నిద్రలోనా..?**





రాజేంద్రనగర్, జులై 16 ( వార్త వేదిక సూర్య ) :
శంషాబాద్ పట్టణ శివారులోని సాయి బాలాజీ కాలనీలో ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్లు నిర్మిస్తూ ప్రభుత్వానికి భారీగా గండి కొడుతున్న బిల్డర్లపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి నర్రగిరి డిమాండ్ చేశారు. పట్టణ నడిబొడ్డునే బహిరంగంగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నా జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమి చేస్తున్నారని ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యమే అక్రమ నిర్మాణాలకు కారణ మవుతోందని ఆరోపించారు. అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలు బిల్డర్లపై చట్టప్రకారం చర్యలు తీసుకుని, ప్రభుత్వ ఆదాయానికి జరుగుతున్న నష్టాన్ని అరికట్టాలని, అక్రమ నిర్మాణాలపై వెంటనే కొరడా ఝుళిపించాలని నర్రగిరి డిమాండ్ చేశారు.

## జీహెచ్ఎంసీ ప్రజలపై భారీ పన్ను భారం మోపే కుట్ర

**- క్యూర్ బిల్లు--2026ను వెంటనే ఉపసంహరించాలి: సబితా ఇంద్రారెడ్డి**



రాజేంద్రనగర్, జులై 16 (వార్త వేదిక సూర్య ) :
జీహెచ్ఎంసీ పరిధిలోని లక్షలాది కుటుంబాలపై భారీ ఆర్థిక భారం మోపేలా ప్రతిపాదించిన క్యూర్ బిల్లు--2026ను ప్రభుత్వం వెంటనే ఉపసం హరించుకోవాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా 2ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్లు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్లు, గ్రామాల ప్రజలు, ప్రతి ఇంటి యజమాని అప్రమత్తంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రతిపాదిత క్యాపిటల్ వాల్యూ సిస్టమ్ (సీవీఎస్) అమల్లోకి వస్తే ప్రస్తుతం అమల్లో ఉన్న యాన్యువల్ రెంటల్ వాల్యూ (ఏఆర్వీ) విధానం రద్దై, ఆస్తి పన్ను భారీగా పెరిగే ప్రమాదం ఉందన్నారు. దీనివల్ల పేదలు, మధ్యతరగతి కుటుంబాలు, ఉద్యోగులు, పెన్షనర్లు, సాధారణ గృహ యజ మానులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడు తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలపై అదనపు పన్ను భారం మోపే ఈ ప్రతిపాదనను అడ్డుకునేందుకు జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రతి కాలనీ సంక్షేమ సంఘం, ప్రతి గ్రామం, ప్రతి ఇంటి యజమాని తమ అభ్యంత రాలను ఈ నెల 24వ తేదీలోపు జీహెచ్ఎంసీ కమిషనర్ కార్యాలయానికి ఆన్‌లైన్ లేదా ప్రత్యక్షంగా వినతిపత్రాల రూపంలో భారీ ఎత్తున సమర్పించాలని ఆమె కోరారు. ప్రధాన డిమాండ్లు : క్యూర్ బిల్లు--2026లోని ఆస్తి పన్ను పెంపు ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించాలి. ప్రస్తుతం అమల్లో ఉన్న ఏఆర్వీ ఆధారిత ఆస్తి పన్ను విధానాన్నే కొనసాగించాలి. ప్రజలపై అదనపు పన్ను భారం మోపే నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలపై పన్నుల భారం మోపే నిర్ణయాలను ఏకగ్రీవంగా వ్యతిరేకిద్దాం... ప్రతి కాలనీ ఏకమవుదాం. ప్రజా స్వరాన్ని ప్రభుత్వానికి బలంగా వినిపిద్దాం. ప్రజల గొంతే ప్రజాస్వామ్య బలం అని సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు.

# బస్సు యాత్రను జయప్రదం చేయండి



**కే జి కే స్ జనగాం జిల్లా నాయకులు బస్వగాని మహేందర్**

జనగాం జూలై 16 ( వార్త వేదిక సూర్య )
తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన నాయకులను స్మరించుకుంటూ. మహబూబాద్ జిల్లా మానుకోట ఆగస్టు 2 నుండి ప్రారంభమై బస్సు యాత్ర 18 వరకు రాష్ట్రంలో అన్ని జిల్లాలు తిరుగుతూ పాపన్న జయంతి రోజున హైదరాబాద్ లో ముగుస్తున్న ఇట్టి కార్యక్రమానికి కల్లుగీత కార్మికులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య కోరారు.

తేదీ 16/07 /2026 గురువారం రోజున జనగామ జిల్లా కేంద్రంలో గాయత్రీ ఫంక్షన్ హాల్ లో జరిగిన కల్లుగీత కార్మిక సంఘం జనగామ జిల్లా కమిటీ సమావేశం వడ్లకొండ వెంకటేష్ అధ్యక్షతన జరిగినది. అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం బాల్నే వెంకట మల్లయ్య, బస్వగాని మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తి మీదనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు , వృత్తి ప్రమాదానికి గురైన కుటుంబాలకు పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, వృత్తి చేసే ప్రతి గీత కార్మికునికి బైకులు ఇవ్వాలని, ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,

ఆగస్టు 10వ జనగామ జిల్లాకు వస్తున్న సందర్భంలో కల్లుగీత కార్మికులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని స్వాగతం తెలిపి బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు .. ఈ సమావేశంలో కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కనకటి రాజయ్య, పరిధిల భాస్కర్, బండపల్లి శంకరయ్య, మాచర్ల రఘురాములు,

జిల్లా కమిటీ సభ్యులు బసవ గాని మహేందర్, బాల్నే ఉమాపతి, కమ్మగాని పరశురాములు, తాళ్లపల్లి మదర్, పులి శ్రీనివాస్, ఊడుగుల ప్రభాకర్, నాయిని యాదగిరి, బాల్నే రాజయ్య, నామాల యాదగిరి, యాదండ్ల పరంధామ, పోతుగంటి కృష్ణమూర్తి, బుషిగంపల సమ్మయ్య, బైరగోని వెంకటయ్య, బైరగోని బలరాములు, సోషల్ మీడియా కన్వీనర్ మూల వైకుంఠం తదితరులు పాల్గొన్నారు..



## నేతాజీ నగర్--శ్రీరామ్ నగర్‌కు రూ.30 లక్షల సీసీ రోడ్డు ప్రారంభం..!

### -ఎమ్మెల్యే కృషితో రోడ్డు నిర్మాణం.. ప్రజల నుంచి కృతజ్ఞతల వెల్లువ

రాజేంద్రనగర్, జూలై 16 ( వార్త వేదిక సూర్య ) :
నేతాజీ నగర్--శ్రీరామ్ నగర్ మధ్య రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ రోడ్డు నిర్మాణంతో స్థానిక ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న రాకపోకల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించిందని బస్తీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన స్థానికులు, ప్రజల అవసరాన్ని గుర్తించి రూ.30 లక్షలతో సీసీ రోడ్డు మంజూరు చేసి నిర్మాణం పూర్తిచేసిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోడ్డు వల్ల వర్షాకాలంలో బురద సమస్య తొలగిపోవడంతో పాటు ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాధవ రెడ్డి, సుధాకర్ గౌడ్, దత్తు స్వామి గౌడ్, ప్రభాకర్ గౌడ్, మహేష్ గౌడ్, జైపాల్, యాది రెడ్డి, నారాయణ, శివకుమార్ నాయుడు తదితర ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, నేతాజీ నగర్ బస్తీవాసులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర కాలనీకి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చొరవ..

### ట్రాన్స్‌ఫార్మర్ తొలగింపు

### - పోచమ్మ ఆలయం వద్ద స్లాబ్ పనులకు శ్రీకారం

రాజేంద్రనగర్,జులై 16 ( వార్త వేదిక సూర్య ) :



వెంకటేశ్వర కాలనీలోని పోచమ్మ దేవాలయం సమీపంలో ప్రజలకు ఇబ్బందిగా మారిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే ప్రకాష్ చొరవతో తొలగించారు. చాలా కాలంగా స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం లభించడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా పోచమ్మ దేవాలయం ముందు చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్న స్లాబ్ పనులను కూడా ఆషాఢ బోనాల ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని ప్రారంభించారు. ఆలయానికి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునేలా ఈ పనులు చేపట్టడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గౌడ్, మాధవ రెడ్డి, దత్తు, జైపాల్, దేవేందర్ యాదవ్, శివారెడ్డి పాల్గొని పనులను పరిశీలించారు. ట్రాన్స్‌ఫార్మర్ తొలగింపు, స్లాబ్ పనుల ప్రారంభానికి సహకరించిన ఎమ్మెల్యే ప్రకాష్‌కు స్థానిక ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే తీసుకుంటున్న చొరవ అభినందనీయమని వారు పేర్కొన్నారు.

## "సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతాను"

### నూతన అధ్యక్షులు - మంద జగన్


సికింద్రాబాద్, జూలై 16(వార్త వేదిక సూర్య)



"సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతానాని" బౌద్ధనగర్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు, మాజీ వార్డు మెంబర్, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ అన్నారు. గురువారం అంబర్ నగర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంద జగన్ ను సికింద్రాబాద్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మంద జగన్ మాట్లాడుతూ...తనపై నమ్మకంతో అధ్యక్ష పదవికి ఎన్నుకున్న ప్రతి సభ్యుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సామాజిక సేవ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడవెల్లి మధుకర్, ఉండేటి సచిన్, ఎం.డి. అక్బర్, ఎం.డి. తౌఫిక్, జానకిరామ్, సీహెచ్ మల్లేష్, రూబెన్, రవి నాయక్, కర్ణాకర్, కిషోర్, పాపయ్య, సామల శివ, సతీష్, పులి శివ, ఇర్ఫాన్ తదితరులున్నారు.

## సోషల్ వెల్ఫేర్ గురుకులలా సెక్రెటరీ శారద ను మర్యాదపూర్వం కలిసిన గుడ్ల శ్రీనివాస్ స్టూడెంట్ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏపూరి శ్రీనివాస్

మహేశ్వరం జులై 16 వార్త వేదిక సూర్య
సెక్రటేరియట్ లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకులలా సెక్రటరీ శారదా ను మర్యాదపూర్వంగా కలసి పువ్వుల మొక్క ఇచ్చి శు భాకాంక్షలు తెలిపారు గుడ్ల శ్రీనివాస్ మహారాజ్, అధ్యక్షులు తెలంగాణ స్టూడెంట్స్ పేరెంట్స్ అసోసియేషన్,ఏపురి శ్రీనివాస్ , గుర్రం నాగరాజు, ముక్తేశ్వర్ తదితరులు పాల్గొన్నారు,



వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 58
శుక్రవారం 17, జూలై 2026

# పురాతన నల్ల పోచమ్మ ఆలయాన్ని కూల్చే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం



### ప్రజల మనోభావాలను దెబ్బతీసే నిర్ణయాలు తగవని అధికారులకు హెచ్చరిక
### మూసాపేట్ చౌరస్తాలో ఆలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు....ఆలయ కమిటీతో సమావేశం

**కూకట్ పల్లి, జూలై 16 (వార్త వేదిక సూర్య):**
కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ చౌరస్తాలో ఉన్న అత్యంత పురాతన, భక్తుల ఆరాధ్య దైవంగా ప్రసిద్ధి చెందిన నల్ల పోచమ్మ అమ్మవారి దేవాలయాన్ని గురువారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో సమావేశమై ఆలయానికి సంబంధించిన తాజా పరిణామాలపై వివరాలు తెలుసుకున్నారు. జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఆలయాన్ని తొలగించే చర్యలకు సిద్ధమవుతున్నారనే సమాచారాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ ఆలయం వేలాది మంది భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిందని, ప్రజలు కొంగుబంగారంగా భావించి భక్తిశ్రద్ధలతో కొలిచే అమ్మవారి ఆలయాన్ని కూల్చివేయడం ఏ మాత్రం సమంజసం కాదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ఇలాంటి పురాతన దేవాలయాలను పరిరక్షించడం ప్రభుత్వంతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రజల విశ్వాసాలకు, మనోభావాలకు గౌరవం ఇవ్వాలి. అభివృద్ధి పనులు అవసరమే అయినప్పటికీ, వాటి పేరుతో ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని ధ్వంసం చేయడం సరైన పద్ధతి కాదు" అని అన్నారు.

అభివృద్ధి పనుల కోసం అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని, ఆలయానికి ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయాన్ని తొలగించడం కాకుండా, భక్తుల మనోభావాలను గౌరవించేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. ప్రజల విశ్వాసాలతో ముడిపడి ఉన్న దేవాలయాల విషయంలో అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం మంచిది కాదని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నల్ల పోచమ్మ అమ్మవారి దేవాలయాన్ని కూల్చివేసే చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆలయ చరిత్ర, భక్తుల విశ్వాసం, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను ఎమ్మెల్యేకు వివరించారు. ఆలయ పరిరక్షణకు తన వంతు సహకారం అందించాలని కోరగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఆలయ రక్షణ కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పండాల సతీష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, ఆలయ ఈఓ మాణిక్ ప్రభు, ఆలయ కమిటీ చైర్మన్ బిక్షపతి గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ప్రజల విశ్వాసాలకు ప్రతీకగా నిలిచిన నల్ల పోచమ్మ అమ్మవారి దేవాలయాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అభివృద్ధి పనులు, ప్రజల ఆధ్యాత్మిక భావాలను సమన్వయం చేస్తూ పరిష్కారం కనుగొనాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.






## ప్రజాపాలన లో రాష్ట్రం అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ , బీజేపీ నాయకులు

### యువతరానికి హస్తంలో అవకాశాలు: కేఎల్ఆర్

**మహేశ్వరం జులై 16 వార్త వేదిక సూర్య**
పేదల సంక్షేమానికే సీఎం రేవంత్ రెడ్డి,పెద్దపీట: కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి, బాలాపూర్ నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ లో చేరికలు పేద, మధ్య తరగతికి కూడు, గూడు, సంక్షేమం అందించేది ఒక్క ఇందిరమ్మ రాజ్యంలోనేని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, తెలిపారు .తుక్కుగూడ కార్యాలయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, టీపీసీసీ సెక్రటరీ ఏల్మేటి అమరేందర్ రెడ్డి, ఎస్సీ డిపార్ట్మెంట్ ఛైర్మన్ క్యారగారి శ్రీధర్,ఆధ్వర్యంలో కెఎల్ఆర్, సమక్షంలో హస్తం గూటికి 150 మంది విపక్షాల నాయకులు చేరారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డి, నాయకత్వంలో ఆరు గ్యారెంటీలు సహా రాష్ట్రాభివృద్ధి, పేదల సంక్షేమానికి ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరేందుకు యువతరం ముందుకొస్తుందని తెలిపారు.పాత, కొత్త తేడా లేకుండా పార్టీ బలోపేతం దిశగా నాయకులు అడుగులు వేస్తే తప్పకుండా అవకాశాలు కల్పిస్తామని లక్ష్మారెడ్డి అన్నారు .

గత బీఆర్ఎస్ హయాంలో నిరుద్యోగ యువతకు భృతి ఇస్తామని మోసం చేసిన విషయాన్ని కేఎల్ఆర్ ,గుర్తు చేశారు.ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ యూనివర్శిటీని ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని... సోషల్ మీడియాను సాధనంగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి,సహా కొత్తగా పార్టీలో చేరిన వారు ,బీజేపీ నుంచి రాఘవేందర్, బీఆర్ఎస్ నుంచి దొడ్డి శ్రీకాంత్,సహా వందలాది మంది విపక్షాల నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ లీడర్లు పాల్గొన్నారు.

## ప్రజాపాలన లో గ్రామాలు అభివృద్ధి కేఎల్ఆర్ సహకారం తో ఉప్పుగడ్డ గ్రామపంచాయతీ అభివృద్ధి :

### గ్రామ సర్పంచ్ నేనావత్ రాజు నాయక్

**మహేశ్వరం జులై 16 వార్త వేదిక సూర్య**



మహేశ్వరం మండలం ఉప్పుగడ్డ గ్రామపంచాయతీ లోని కొత్త తండా కాలనీ లో 10 లక్షల రూపాయల బడ్జెట్ తో సిసి రోడ్డును ప్రారంభించిన సర్పంచ్ నేనావత్ రాజు నాయక్, మహేశ్వరం మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి. నేనా రాజు నాయక్ ,

ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, ప్రత్యేక దృష్టితోనే తాండాలను మౌలిక సదుపాయాలు కల్పించడంలో తన వంతు కృషి చేస్తున్నారు, అని తెలిపారు,ఆయన కృషి వల్లే మహేశ్వరం మండలంలోని తండాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయాని,

ఉప్పుగడ్డ గ్రామపంచాయతీలో కొత్తతండా కాలనీ లో 10 లక్షలరుపాయల వ్యయంతో సీసీ రోడ్డు వేయడం జరిగిందని తెలిపారు,

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాజీ సర్పంచ్ కేతావత్ రాజు నాయక్,ఉపసర్పంచ్ మోహన్ నాయక్,కార్యదర్శి శ్రీనివాస్ వార్డ్ నెంబర్లు కేతావత్ శివ నాయక్, సరిత శ్రీనివాస్ నాయక్ బాదావత్ పరమేష్ నాయక్ , నినావత్ రవీందర్ నాయక్ కాంట్రాక్టర్ రామకోటి గ్రామ యువకులు రాజు కళ్యాణ్ సురేష్ రాజు నాయక్ గ్రామ సిబ్బంది రజనీకాంత్ పాల్గొనరు,

## ఆలివ్ స్వీట్స్ అధినేత దొరరాజు మాతృమూర్తి శాంతకుమారి మృతి పట్ల ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రగాఢ సంతాపం

**కూకట్ పల్లి, జూలై 16 ( వార్త వేదిక సూర్య) :**



ప్రముఖ వ్యాపార సంస్థ ఆలివ్ స్వీట్స్ అధినేత దొరరాజు మాతృమూర్తి శాంతకుమారి పరమపదించిన విషయం తెలుసుకున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ సతీష్ అరోరా తో కలిసి వారు దొరరాజు నివాసానికి వెళ్లి, శాంతకుమారి పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దొరరాజుతో పాటు వారి కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా పరామర్శించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శాంతకుమారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆ కుటుంబానికి ఈ తీరని లోటును భరించే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. శాంతకుమారి మరణం కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా, ఆమెను అభిమానించే బంధువులు, మిత్రులు, పరిచయస్తులకు కూడా తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కుటుంబ విలువలు, ప్రేమాభిమానాలు, మానవీయతకు ప్రతీకగా నిలిచిన ఆమె జ్ఞాపకాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ సతీష్ అరోరా కూడా శాంతకుమారి మృతి పట్ల ప్రగాఢ విచారం వ్యక్తం చేస్తూ, దొరరాజు, వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, వ్యాపార వర్గాల ప్రతినిధులు, అభిమానులు, బంధువులు, స్థానిక ప్రముఖులు పాల్గొని శాంతకుమారి పార్థివదేహానికి నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.




## సోషల్ వెల్ఫేర్ గురుకులలా సెక్రెటరీ శారదను కలిసిన గుడ్ల శ్రీనివాస్ స్టూడెంట్ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏపూరి శ్రీనివాస్

**మహేశ్వరం జులై 16 వార్త వేదిక సూర్య**
సెక్రటేరియట్ లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకులలా సెక్రటరీ శారదా ను మర్యాదపూర్వంగా కలసి పువ్వుల మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు గుడ్ల శ్రీనివాస్ మహారాజ్, అధ్యక్షులు తెలంగాణ స్టూడెంట్స్ పేరెంట్స్ అసోసియేషన్,ఏపురి శ్రీనివాస్ , గుర్రం నాగరాజు, ముక్తేశ్వర్ తదితరులు పాల్గొన్నారు,

## టాటా నగర్‌లో వైభవంగా శ్రీ జగన్నాథ రథయాత్ర

### ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్

**రాజేంద్రనగర్, జులై 16 ( వార్త వేదిక సూర్య ) :**




రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ పరిధిలోని టాటా నగర్‌లో శ్రీ జగన్నాథ రథయాత్ర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ రథయాత్రను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వాదాలు పొందారు. అనంతరం మహా హారతి సమర్పించి భక్తులతో కలిసి రథయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ, జగన్నాథ రథయాత్ర సందర్భంగా హరేకృష్ణ నామస్మరణలు, భక్తుల కీర్తనలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, సంకీర్తనలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి. భక్తుల కోలాహలం మధ్య రథయాత్ర అత్యంత వైభవంగా సాగింది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కాటేదాన్ డివిజన్ కార్మిక విభాగం అధ్యక్షుడు ఉప్పల్ శీను, కిలారి వెంకటరమణ, భీమరాయుడు, నరేష్, వీరస్వామి, మోహన్, రిషి, గణేష్, సుధామా, బాపి, బాబు, నీళ్ల సిద్ధూ, రామ్, పింటూ, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యం

### బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేష్ గౌడ్

**సికింద్రాబాద్, జూలై 16(వార్త వేదిక సూర్య)**



ప్రజల సమస్యలను పరిష్కరించడమే నా ధ్యేయ మని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయ కురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ అన్నారు. గురువారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసన సభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ పరిధిలోని నాగార్జున ప్రాంతంలో పనిచేయకుండా ఉన్న వీధి దీపాల సమస్యకు పరిష్కారం లభించింది. స్థానిక ప్రజల నుంచి సమస్యపై సమాచారం అందుకున్న మురారి స్మిత కోటేష్ గౌడ్ సంబంధిత అధికారులతో వెంటనే సమన్వయం చేసి, వీధి దీపాల మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేయించారు. దీంతో పనిచేయని వీధి దీపాలు తిరిగి వెలుగులు నింపడంతో ఆ ప్రాంత ప్రజలకు రాత్రి వేళల్లో భద్రత, సౌకర్యం మెరుగుపడింది.

# సిద్దిపేటలో కాండిల్ ప్రదర్శన నిర్వహించిన ప్రజా సంఘాలు

### కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్

**సిద్దిపేట, జూలై 16(వార్త వేధిక సూర్య ):-**
ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న కాండిల్ ర్యాలీకి సంఘీభావంగా సిద్దిపేటలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల ఉమ్మడి వేదిక ఆధ్వర్యంలో గురువారం కాండిల్ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఉమ్మడి వేదిక కన్వీనర్ వంగల సంతోష్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ప్రవేశ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకుంటున్న లోపాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ప్రగతిశీల ఉపాధ్యాయులు పాపయ్య, ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి మాట్లాడుతూ, నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో చోటుచేసుకుంటున్న అవకతవకల వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, విద్యార్థుల్లో తీవ్ర మానసిక ఆందోళన నెలకొంటోందని అన్నారు. పారదర్శకమైన పరీక్షల నిర్వహణతో పాటు విద్యార్థుల హక్కులను పరిరక్షించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే ప్రజాస్వామ్య హక్కులు, విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న సోనమ్ వాంగ్‌చుక్‌కు దేశ ప్రజలు, ముఖ్యంగా విద్యార్థి యువత సంఘీభావం ప్రకటించాలని



పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ(విజృంభన) నాయకులు రాజేష్, విష్ణు, సోషల్ వర్కర్ రామచంద్ర రెడ్డి, శ్రీ వర్ధన్, డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# "సరైన ఓటర్ల జాబితా.. బలమైన ప్రజాస్వామ్యానికి పునాది"



### ఎమ్మెల్యే - పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్, జూలై 16(వార్త వేదిక)**
"సరైన ఓటర్ల జాబితా.. బలమైన ప్రజాస్వామ్యానికి పునాదని" మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. గురువారం బౌద్ధనగర్ డివిజన్ సంజీవపురం, న్యూ అశోక్ నగర్ లో మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ తో కలిసి పర్యటించి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు చేయించుకోవాలని అధికారులు సూచించారు. ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడంతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ నగర్ లో పర్యటించి అక్కడ ఉన్న బస్తీ వాసులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మీకు ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు ఆ సమస్యను సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకుడు కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, రాజేష్, పాక సాయి, జల సాయి, రామచందర్, ఆంజనేయులు, శైలెందర్, భాస్కర్, పర్వతాలు, బాచి, అనిల్, ముజఫర్, శ్రీలక్ష్మి, సుజాత, నందిత, సుకుమారి, భూలక్ష్మి తదితరులున్నారు.

## కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల చెక్కుల పంపిణీ

**నల్గొండ టౌన్ జులై 16 వార్తావేదిక సూర్య**
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అత్యంత పారదర్శకంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ నకిరేకల్ నియోజకవర్గంలో రహదారులు, విద్య, వైద్యం, తాగునీరు,



మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తూ, ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే వేముల వీరేశం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, లబ్ధిదారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి జనతా ఇన్సూరెన్స్ చెక్కు పంపిణీ చేసిన చైర్మన్ చెరుపల్లి ఆంజనేయులు

**గట్టుప్పల.జులై 16.వార్త వేధిక సూర్య:**
రైతు సేవ సహకార సంఘం చండూరు ఆధ్వర్యంలో స్వల్పకాలిక రుణములు కలిగిన ప్రతి ఒక్క రైతుకు సంఘం తరుపున జనతా ఇన్సూరెన్స్ అందజేయబడుతుందని సింగిల్ విండో చెర్మెన్ చేరుపల్లి ఆంజనేయులు పేర్కొన్నారు.ఇందులో భాగంగా చండూరు మండలం పుల్లెంల గ్రామస్తులు అయినా పిన్నింటి మురళీధర్ రెడ్డి కొన్ని రోజుల క్రితం యాక్సిడెంట్లు ద్వారా మృతి చెందడంతో వారికి సంఘం తరపున జనతా ఇన్సూరెన్స్ కలిగి ఉండడం వలన ఛైర్మెన్ చొరవతో ఇన్సూరెన్స్ ని క్లెయిమ్ చేసి ఒక లక్ష రూపాయలు వారి కుటుంబ సభ్యులకు సంఘం ఛైర్మెన్ చేరుపల్లి ఆంజనేయులు మురళీధర్ కుటుంబానికి అందచేశారు

ఈ కార్యక్రమంలో చీజజదీ బ్యాంక్ మేనేజర్ భరత్ గారు సంఘ డైరెక్టర్ బోడ ఆంజనేయులు,కట్ట బిక్షం,గుండమల్ల శ్రీనివాసులు, మొగుదల దశరథ,మిట్టపల్లి రాజు,అచ్చిన శ్రీనివాసులు,గిరి సత్తయ్య,బనావత్ గాంసిరం సంఘ కార్యదర్శి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు






## వారాహి జ్యువెల్స్ 3వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆభరణాల ప్రదర్శన


హైదరాబాద్ :

ప్రముఖ ఆభరణాల సంస్థ వారాహి జ్యువెల్స్ తమ 3వ వార్షికోత్సవ వేడుకలను జూలై 16 నుంచి 19 వరకు కావూరి హిల్స్‌లోని షోరూమ్‌లో నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు సందీప్ కరణం తెలిపారు. ఈ సందర్భంగా వేలాది సరికొత్త డిజైన్లతో కూడిన ప్రత్యేక జ్యువెలరీ ప్రదర్శనను, సేల్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ నాలుగు రోజుల ప్రదర్శనను మల్లారెడ్డి విద్యాపీఠం వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రీతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దీపప్రజ్వలనతో ప్రారంభించారు. హైదరాబాద్, విజయవాడ, తిరుపతి నగరాల్లో సేవలందిస్తున్న వరాహి జ్యువెల్స్ నాణ్యత, విశ్వసనీయత, వినియోగదారుల సేవలకు ప్రాధాన్యతనిస్తూ వధువులు, కుటుంబాల ఆదరణ పొందుతోందన్నారు. సంప్రదాయ కళాత్మకతకు ఆధునికతను జోడించి డైమండ్, కుందన్, పోల్కీ, నక్ష్, టెంపుల్ జ్యువెలరీతో పాటు డైలీ వేర్ ప్రత్యేక కలెక్షన్లను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి రెడ్డి మాట్లాడుతూ ప్రదర్శనలో ఉన్న వాటిలో చాలా వెరైటీస్ బాగున్నాయి బంగారం, వెండి, వెండి మీద బంగారం పూత వంటి ఎన్నో వెరైటీలు ప్రదర్శనలో ఉంచడంతోపాటు సేల్ కూడా నిర్వహించడం ఆనందంగా ఉంది వీరి డిజైన్స్ చాలా ప్రత్యేకం గా అందర్నీ ఆకట్టుకునేలా ఉన్నాయని బంగారం ప్రియులు అందరూ వచ్చి ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని ఆమె తెలిపారు.

## ఆగస్టు 3 లోగా సర్ ప్రక్రియ 100 శాతం పూర్తి చేసేందుకు చర్యలు

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, జులై 16 (వార్తా వేదిక సూర్య )



జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఆగస్టు 3 లోగా 100 శాతం పూర్తి చేయాల్సి ఉందని, ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు.

గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సర్ ప్రక్రియ పురోగతిపై సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఓటర్లకు 100 శాతం ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 78 శాతం మ్యాపింగ్, డిజిటలైజేషన్ పూర్తయిందని, రానున్న నాలుగు నుంచి 5 రోజుల్లో దీనిని 92 శాతానికి పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం సర్ గడువును ఆగస్టు 3 వరకు పొడిగించిన నేపథ్యంలో ఈ లోగా 100 శాతం మ్యాపింగ్, డిజిటలైజేషన్ పూర్తి చేసేలా అన్ని రాజకీయ పార్టీలు తమ బూత్ స్థాయి ప్రతినిధులకు సహకరించాలని కోరారు.

బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఫారాలను పంపిణీ చేసి, వాటిని పూరించడంలో ప్రజలకు సహాయం చేస్తున్నారని తెలిపారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేసి, వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించామని చెప్పారు. ఇప్పటికే ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఈఆర్‌వోలు క్షేత్రస్థాయి ప్రక్రియను పూర్తి చేశారని తెలిపారు. గుర్తింపు కేంద్రాలతో పాటు, మండల స్థాయిలోని ఎంఆర్వో కార్యాలయాల్లో కూడా బీఎల్‌వోలకు అవసరమైన సహకారం అందిస్తున్నామని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు10లక్షల మ్యాపింగ్‌లు పూర్తయ్యాయని, ఇంకా 54 వేల మ్యాపింగ్‌లు పూర్తి చేయాల్సి ఉందన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఇంకా 344 ఓట్లు గుర్తించాల్సి ఉందని తెలిపారు. బుధవారం నాటికి పెండింగ్ మ్యాపింగ్ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మ్యాపింగ్ ప్రక్రియ పూర్తైతే డబుల్ ఓటింగ్‌కు అవకాశం తగ్గుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల ఓట్లను కూడా ఇంటింటికి వెళ్లి నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి క్వాలిటీ అధికారులను నియమించి వెరిఫికేషన్ నిర్వహిస్తున్నామని, మరో 5 రోజుల్లో జిల్లాలో 92 శాతం మ్యాపింగ్ పూర్తి చేసే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ, సర్ ప్రక్రియలో బీఎల్‌వోలు సమర్థవంతంగా పనిచేస్తూ మ్యాపింగ్‌ను వేగంగా ముందుకు తీసుకెళ్తున్నారని అభినందించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నుండి ముంతాజ్ అలీ, బిఆర్ఎస్ తరపున బక్క పిచ్చయ్య, బిజెపి నుండి లింగస్వామి , ఆప్ ఆద్మీ తరపున అన్సారి, సిపిఎం నర్సిరెడ్డి, టిడిపి నుండి అన్నా రవి ,ఎన్సీపీనుండి రఫీ ,బిఎస్పి తరపున రవిశంకర్, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ, మానవహారం నిర్వహణ

నల్లగొండ బ్యూరో, జులై 16 (వార్తా వేదిక సూర్య )

ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్గొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రజల్లో జనాభా నియంత్రణ, కుటుంబ నియంత్రణ పట్ల అవగాహన కల్పించేందుకు ర్యాలీ, మానవహారం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నల్గొండ జిల్లాలో 2026 నాటికి దాదాపు 18 లక్షల జనాభా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పెరుగుతున్న జనాభా వల్ల ఆరోగ్యం, విద్య, ఉపాధి, సహజ వనరులపై పడే ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మానవహారంలో ఈ సంవత్సరపు నినాదమైన "ప్రణాళిక బద్ధమైన కుటుంబం -- ఆరోగ్యవంతమైన సమాజం -- అభివృద్ధి చెందిన దేశం" అనే అంశం పై డాక్టర్ రాహుల్ మాట్లాడుతూ, కుటుంబ నియంత్రణ పద్ధతులను స్వచ్ఛందంగా అవలంబించడం ద్వారా తల్లి, శిశు ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు కుటుంబ ఆర్థికాభివృద్ధికి, సమాజ ప్రగతికి దోహదపడుతుందని వివరించారు. అనంతరం లైన్‌వాడకు చెందిన ప్రత్యూష భర్త ఆకాశ్ ఇద్దరు పిల్లల అనంతరం కుటుంబ నియంత్రణలో భాగంగా ఐ.యు.డి (ఇంట్రా యూటరైన్ డివైస్) పద్ధతిని స్వీకరించగా, వారిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రశంసాపత్రం అందజేసి ఘనంగా సన్మానించారు.

# వెలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### కత్తుల లింగస్వామి, జిల్లా అధ్యక్షులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ అరూరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి, తెలంగాణ రైతు సంఘం నల్లగొండ.

చిట్యాల జులై 16 వార్తా వేదిక సూర్య



వెలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక సదుపాయాలను కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కత్తుల లింగస్వామి, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అరూరు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లివ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు గురువారం వెలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సర్వే కార్యక్రమం నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ "ధర్నా" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కరెంటు సమస్య తీవ్రంగా ఉందని ట్రాన్స్ ఫార్మర్ ను మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన నేటి వరకు పరిష్కారం కాలేదని, ఇన్వేటర్ లేకపోవడం మూలంగా కరెంటు పోయినప్పుడు నా..న ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాక్సిన్ టీకాలు వేసేటందుకు హాస్పిటల్లో రిఫ్రిజిరేటర్ కూడా లేదని, గర్భిణీ స్త్రీలకు ఐరన్ ఇంజక్షన్ ఆరు నెలలుగా అందుబాటులో లేవని, షుగర్ పేషెంట్లకు ఇన్సులిన్ ఇంజక్షన్లు గత నాలుగు నెలలుగా అందుబాటులో లేవని తక్షణమే సంబంధిత వైద్యాధికారులు వెలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి కనీస మౌలిక సదుపాయాలు అందించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. లి

ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గతంలో పనిచేస్తున్న నర్సింగ్ ఆఫీసర్ బదిలీ కావడం జరిగిందని అప్పటినుండి నేటి వరకు ఈ పోస్టును భర్తీ చేయలేదని, అటెండర్ పోస్టు ఉన్న పర్మినెంట్ అటెండర్ ను ఇప్పటివరకు నియమించలేదని, ఆరోగ్య కేంద్రం మెయింటెనెన్స్ కు వచ్చే నిధులు గత మూడు సంవత్సరాల నుండి రావడంలేదని, పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులో ఉండే విధంగా ఈ సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే తక్షణమే స్పందించి ఈ ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే నిధులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పంది నరేష్, సూర్కాశీటి మోహన్ రెడ్డి, ఆడెపు రమేష్, అరూరి ప్రణీత్, కూరాకుల బాలు, గోలి సాయికుమార్, మేడి మనోజ్ కుమార్, మెరుగుమల్ల శ్రీకాంత్, అరూరి శివకుమార్, కంచుకోముల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం



### - గ్రామీణ నీటిపారుదల శాఖ, మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ, జూలై 16 (వార్తా వేదిక సూర్య):-

దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ గ్రామీణ నీటిపారుదల శాఖ ( ఆర్ డబ్ల్యు ఎస్ ) మరియు మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల పరిధిలోని గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న తాగునీటి పరిస్థితి, మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా, పైప్‌లైన్ల నిర్వహణ, మోటార్ల పనితీరు, నీటి నిల్వ సామర్థ్యం, లీకేజీల నివారణ, మరమ్మతులు, నీటి సరఫరాలో ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలపై అధికారులతో ఎమ్మెల్యే సమగ్రంగా చర్చించారు. వేసవి కాలంతో పాటు ఇతర సమయాల్లో కూడా ప్రజలకు ఎలాంటి మంచినీటి కొరత ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. గ్రామాల్లో ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే వెంటనే స్పందించి, యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని సూచించారు అలాగే మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి నాణ్యమైన తాగునీరు నిరంతరాయంగా అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే బాలు నాయక్ ఆదేశించారు. ప్రజలకు తాగునీరు అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. దేవరకొండ నియోజకవర్గంలో ఏ గ్రామంలోనూ మంచినీటి సమస్య లేకుండా చూడటమే నా లక్ష్యం. అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి" అని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో గ్రామీణ నీటిపారుదల శాఖ, మిషన్ భగీరథ శాఖకు చెందిన సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## జూలై 20 న జరిగే నిరాహార దీక్షను జయప్రదం చేయండి

### సిఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండి సలీం

నల్లగొండ బ్యూరో, జులై 16 (వార్తా వేదిక సూర్య )



మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జూలై 20 న జరిగే నిరాహార దీక్షను జయప్రదం చేయాలని సిఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండి సలీం మున్సిపల్ కార్మికులకు పిలుపునిచ్చారు.గురువారం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నల్గొండ పట్టణ కమిటీ సమావేశం సీఐటీయూ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సలీమ్ మాట్లాడుతూ వయసు పైబడిన, సహజంగా లేదా ప్రమాదంలో మరణించిన, అనారోగ్యానికి గురైన,పని చేయలేని స్థితి లో ఉన్న మున్సిపల్ కార్మికుల స్థానంలో వాళ్ల వారసులకే ఉద్యోగాలు ఇవ్వాలని, అందుకు సంబంధించి సిడిఎంఏ తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని, మున్సిపల్ కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న హైదరాబాదులో జరిగే నిరాహార దీక్షను జయప్రదం చేయాలని కోరారు. నిరంతరం అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో విషపూరిత వాతావరణంలో విధులు నిర్వహించిన మున్సిపల్ కార్మికులకు వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వడానికి ప్రభుత్వానికి ఏం అడ్డంకి ఉందని ప్రశ్నించారు. ప్రభుత్వం నూతన ఉద్యోగ నియామకాలు చేపట్టడం లేదని కనీసం వారసత్వంగానైనా పనిచేసుకునే వీలును కల్పించకపోతే కార్మికులు ఏ విధంగా జీవించాలని ప్రశ్నించారు.తాము చేస్తున్న డిమాండ్ వల్ల ప్రభుత్వంపై ఎటువంటి అదనపు ఆర్థిక భారం పడదని తెలిపారు. దశాబ్దాల పాటు పుర ప్రజలకు సేవలు అందించి అనారోగ్యాలకు, అకాల మరణాలకు గురైన కార్మికుల వారసులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వకుండా రాజకీయ నాయకులు వారి అనుచరులకు ఉద్యోగాలు ఇవ్వడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇప్పటికి నల్గొండ జిల్లాలో ముగ్గురు కార్మికులు, కేంద్రంలో మరొకరు విధులు నిర్వహిస్తూ తీవ్రంగా గాయపడ్డారని వారికి ప్రభుత్వం ఎటువంటి సహాయం అందించలేదని తెలిపారు. విధులు నిర్వహిస్తున్నప్పుడు ప్రమాదాలు జరిగితే కూడా ప్రభుత్వం పట్టించుకోకపోతే ఎలా అని ప్రశ్నించారు. పురపాలికల్లో రాజకీయ మార్పులు చోటు చేసుకున్న చోట, తమకు అనుకూలంగా ఉన్న వారిని కొత్తగా నియమించుకుంటూ గతంలో పనిచేసిన కార్మికులను అకారణంగా, అక్రమంగా తొలగింపులకు పాల్పడటం అన్యాయం అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా అదనపు పని భారాలను మోపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జూలై 20న హైదరాబాదులోని సిడిఎంఏ కార్యాలయం ముందు జరిగే నిరాహార దీక్షకు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వర్కర్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షుడు చింతకాయల సంతోష్,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, పట్టణ సహాయ కార్యదర్శి జీడిమెట్ల నరసింహ, చిక్కుల్లా రాములు శెట్టిపల్లి రాజు, చింతల శీను, చిలుముల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలి



### రాష్ట్ర పౌరసరఫరాల డైరెక్టర్ జి వి. శ్యాం ప్రసాద్ లాల్

నల్లగొండ బ్యూరో, జులై 16 (వార్తా వేదిక సూర్య )

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎంఆర్ డెలివరీని వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ జి వి శ్యాం ప్రసాద్ లాల్ పౌరసరఫరాల అధికారులు ,రైస్ మిల్లర్లను ఆదేశించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఖరీఫ్ 100 రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని చెప్పారు.

గురువారం అయన నల్గొండ రెవిన్యూ అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల అధికారులతో కష్టం మిల్లింగ్ రైస్ పై సమీక్ష నిర్వహించారు. ఎఫ్ సి ఐ రేక్ మూమెంట్, స్థలాలు, ఎఫ్ సి ఐ పేమెంట్స్ తదితర అంశాలపై ఆయా జిల్లాల వారీగా సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఖరీఫ్ వంద రోజుల ప్రణాళికపై సమీక్షిస్తూ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను వేగవంతం చేయాలని, ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రానున్న ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక కు పౌరసరఫరాధికారులతో పాటు, రైస్ మిల్లర్లు కూడా సిద్ధం కావాలన్నారు. సి ఎం ఆర్ డెలివరీలో భాగంగా ప్రతిరోజు డిఎస్ఓ లు పౌరసరఫరాల డిఎం లు మిల్లలవారీగా పర్యవేక్షణ చేసి సీఎంఆర్ డెలివరీని పెంచేయాలన్నారు. ప్రతి వారం మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని తెలిపారు. మిల్లులు 24 గంటలు నడిచేలా పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, నల్గొండ పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి నాయక్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల డీఎస్ ఓ లు, పౌర సరఫరాల డీఎంలు, ఉమ్మడి నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్లు, సివిల్ సప్లై, ఎన్ ఫొసిమెంట్ విభాగాల అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



## ఆల్ ఇండియా ఇంటర్నేషనల్ టీ20 1రాష్ట్ర ఫెడరేషన్ యు 19 కప్ గెలిచిన తెలంగాణ క్రికెట్ టీమ్

దేవరకొండ జూలై 16 (వార్తా వేదిక సూర్య):-

ఉత్తరప్రదేశ్ (ఆగ్ర) వేదికగా ఆల్ ఇండియా ఇంటర్నేషనల్ టీ20 1రాష్ట్ర ఫెడరేషన్ యు 19 కప్ లో మహారాష్ట్ర టీంతో జరిగిన ఫైనల్లో కాంగ్రెస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గం నాయకులు జాలే నరసింహారెడ్డి పీసీసీ సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ గారి కుమారుడు జాలే సాత్విక్ రెడ్డి (కెప్టెన్) సారధ్యంలో ఆగ్రాలోని రైల్వే స్టేడియం లో జరిగిన మహారాష్ట్ర జట్టును ఓడించి టైటిల్ గెలిచిన తెలంగాణ యు 19 క్రికెట్ టీమ్ ఫైనల్లో గెలిచిన అనంతరం తెలంగాణ యు 19 కెప్టెన్ జాలే సాత్విక్ రెడ్డి గారిని కోచ్ మరియు సహచర ఆటగాళ్లు అభినందించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది

ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ యు 19 క్రికెట్ టీమ్ జట్టు నా కుమారుడు సాత్విక్ రెడ్డి సారధ్యంలో టైటిల్ గెలవడం ఎంతో సంతోషంగా ఉంది అన్నారు అదే విధంగా రాబోయే రోజుల్లో తన కుమారుడు తప్పకుండా జాతీయ జట్టుకు సెలెక్ట్ అవుతాడని ధీమా వ్యక్తం చేశారు

## చౌటుప్పల్ పురపాలక సంఘ పరిధిలో ఓటరు అవగాహన ప్రచార రథాలను ప్రారంభించిన చైర్పర్సన్ శ్రీమతి మొగుదాల పావని రమేష్ గౌడ్

చౌటుప్పల్ జులై 16 వార్తా వేదిక సూర్య



చౌటుప్పల్ పురపాలక సంఘ పరిధిలోని ప్రజల్లో ఓటు హక్కుపై మరియు ఓటర్ల జాబితా సవరణపై విస్తృత అవగాహన కల్పించే నిమిత్తం భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (౹×=) - 2026" (ప్రత్యేక సమగ్ర సవరణ) కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రచార రథాలను (2 ప్రచార ఆటోలను) మున్సిపల్ చైర్పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ గురువారం చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఏ ఒక్క అర్హులైన ఓటరు కూడా తమ ఓటు హక్కును పోగొట్టుకోకూడదని ప్రత్యేక చొరవతో ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నామని తెలిపారు . పట్టణ నందు ప్రతి వార్డులో జూన్ 25 నుండి ఆగస్టు 3, 2026 వరకు బూత్ లెవెల్ అధికారులు (దీూాలు) ప్రతి ఇంటికీ వచ్చి ఎన్యూమరేషన్ ఫారాల ద్వారా వివరాలను సేకరిస్తారని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని మరియు ఓటర్ల జాబితాలో వివరాలను సరిచూసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం కమిషనర్ ఎన్ వెంకటేశ్వర నాయక్ సారధ్యంలో జరగగా పురపాలక సంఘ వైస్ చైర్మన్ లిగోషిక వినయ్ కుమార్ వార్డు కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి, బద్రి గాలయ్య, పాక చిరంజీవి, పిల్లలమర్రి మధుసూదన్, హన్ను మహమ్మద్, కో-ఆప్షన్ సభ్యులు లిలిపస్తం గంగా రాములు, మహమ్మద్ బాబా షరీఫ్, మరియు స్థానిక నాయకులు లిలిదేప రాజు, బత్తుల దాసు, చింతల సాయిలులి తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

మున్సిపల్ మేనేజర్ లిశ్రీధర్ రెడ్డి, ఆర్.ఓ. (=ూ) లిలిఅంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ లిలిహనుమాన్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ లిలిదీప, జూనియర్ అసిస్టెంట్ లిలిపవన్ కుమార్లి, జె.ఎ.ఓ (జీూా) లిలిశ్రీనాథ్, మహేష్ మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు నెలలుగా పూర్తికాని కాలువ పనులు..

### జడ్చర్ల ప్రజలకు నరకయాతన

### సిగ్నల్ గడ్డ--నేతాజీ చౌరస్తా మార్గంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం.. వెంటనే పనులు పూర్తి చేయాలని స్థానికుల డిమాండ్

మహబూబ్ నగర్ బ్యూరో, జులై 16(వార్త వేదిక సూర్య ):



జడ్చర్ల పట్టణంలోని సిగ్నల్ గడ్డ నుంచి నేతాజీ చౌరస్తా వెళ్లే ప్రధాన రహదారిలో చేపట్టిన కాలువ నిర్మాణ పనులు గత మూడు నెలలుగా పూర్తికాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న ఈ పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో ప్రతిరోజూ ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కాలువను తవ్వి అలాగే వదిలేయడంతో రోడ్డుపై రాళ్లు, మట్టి, నిర్మాణ శిథిలాలు పేరుకుపోయి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది.

ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కాలువలో వర్షపు నీరు, మురుగు నీరు నిల్వ ఉండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో దోమలు విపరీతంగా పెరిగి ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాత్రి వేళల్లో హెచ్చరిక బోర్డులు, బ్యారికేడ్లు లేదా తగిన భద్రతా ఏర్పాట్లు లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని వారు పేర్కొంటున్నారు. ఇప్పటికే పలువురు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు స్థానికులు చెబుతున్నారు.

ఈ సమస్యపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే కాలువ నిర్మాణ పనులను పూర్తి చేసి, రహదారిని పునరుద్ధరించి ప్రజలకు సురక్షిత రాకపోకలు కల్పించాలని వారు అధికారులను కోరుతున్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 58
శుక్రవారం
17, జులై 2026



## సిద్ధాపూర్ డంపింగ్ యార్డు నిర్మాణాన్ని నిలిపివేయాలి : ఎంపీ డీకే అరుణమ్మకు వినతి

మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 16(వార్త వేదిక సూర్య ):
సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డు నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి, బాధిత గ్రామ ప్రజలను ఆదుకోవాలని డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట సమితి సభ్యులు మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణమ్మను కోరారు. గురువారం ఎంపీ డీకే అరుణమ్మ సిద్ధాపూర్‌లో పర్యటించి, డంపింగ్ యార్డు అంశంపై గ్రామస్థులతో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ మాట్లాడుతూ, ఎట్టి పరిస్థితుల్లోనూ సంబంధిత జీవోను రద్దు చేయించి డంపింగ్ యార్డు నిర్మాణం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీని విజ్ఞప్తి చేశారు. డంపింగ్ యార్డు ఏర్పాటు వల్ల గ్రామ ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, వ్యవసాయ భూములు తీవ్రంగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రాంబాల్ నాయక్, అందే బాబయ్య, శ్రీవర్ధన్ రెడ్డి, విషువర్ధన్ రెడ్డి, వడ్డే బాలయ్య, బొజ్జ శ్రీనివాస్ రెడ్డి, మిట్టు నాయక్, లక్ష్మణ్ నాయక్, సున్నాల గణేష్, కదల శ్రీశైలం, కుమ్మరిగూడెం పాండు, సంతోష్ నాయక్, ఎమ్మె మల్లేష్, జామకాయల కృష్ణయ్య, మన్నె లక్ష్మయ్య, ఎమ్మె కృష్ణయ్య, బాబురాజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరులో ఘనంగా శ్రీ జగన్నాథ రథయాత్...

### ఇస్కాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి...

మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 16(వార్త వేదిక సూర్య )



జిల్లా కేంద్రంలో ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ జగన్నాథ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి రథయాత్రలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ, ఈ పవిత్ర రథయాత్రలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. శ్రీ జగన్నాథ స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

అలాగే, రథయాత్రలో పాల్గొన్న ప్రతి భక్తుడిపై శ్రీ జగన్నాథ స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, జై జగన్నాథ్" అంటూ భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.

## రాయిచేడ్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హెమంత కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ జులై 16 ( వార్తా వేదిక సూర్య ):



నాగర్ కర్నూల్ జిల్లాలోని ఉప్పునుంతల మండల పరిధిలోని రాయిచేడ్ గ్రామంలో మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ హెమంత కేశవ్ పాటిల్ గురువారం లబ్ధిదారులు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న ఇంటిని సందర్శించి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ప్రభుత్వం అందిస్తున్న సహాయం, నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలు, నిధుల వినియోగం తదితర అంశాలపై ఆరా తీశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...., పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత గడువులోగా లబ్ధిదారులకు అందజేయాలన్నారు. ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకుని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని స్పష్టం చేసిన కలెక్టర్, పునాది నుంచి పైకప్పు వరకు ప్రతి దశలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, నిర్మాణ సామగ్రి నాణ్యంగా ఉండేలా చూడడంతో పాటు పనులు నిరంతరాయంగా కొనసాగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా సాంకేతిక లేదా పరిపాలనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించి పనుల్లో జాప్యం లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారులు కూడా ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ చూపించి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు అధికారులు తరచూ గ్రామాలను సందర్శిస్తూ పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డిఓ యాదగిరి, గ్రామ సర్పంచ్,మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు

# సర్ విషయంలో నిర్లక్ష్యం వద్దు

### ప్రతి ఓటరికి సహాయం అందించాలి: ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి...

### బూత్ స్థాయిలో ఒక్క ఓటు కూడా కోల్పోకుండా అప్రమత్తంగా పనిచేయాలని సూచన...

### సర్ ప్రక్రియలో అత్యుత్తమ పనితీరు కనబర్చిన సయ్యద్ ముస్తాక్ అలికి సన్మానం..

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఎల్‌ఏలతో ప్రత్యేక సమావేశం...

మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 16 (వార్త వేదిక సూర్య ):
మహబూబ్‌నగర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి బీఎల్‌ఏలకు సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియపై కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం లేదా అలసత్వం ప్రదర్శించవద్దని స్పష్టం చేశారు. బూత్ స్థాయిలో ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు



అవసరమైన సహాయం అందించాలని సూచించారు. "సమయం ఉంది కదా అని నిర్లక్ష్యం చేస్తే ఓట్లు కోల్పోయే ప్రమాదం ఉంది" అని హెచ్చరించారు.

సర్ ప్రక్రియలో అత్యధిక శాతం నమోదు పూర్తి చేసిన సయ్యద్ ముస్తాక్ అలి ని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శులు సాయి బాబా, రాములు యాదవ్, మైనారిటీ కాంగ్రెస్ నాయకుడు ఫయాజ్, పట్టణ కాంగ్రెస్ కార్యానిర్వాహక అధ్యక్షుడు అజ్మత్ అలి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవేజ్, వివిధ డివిజన్ల కాంగ్రెస్ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నాణ్యతలో రాజీ పడొద్దు

### నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నాగర్ కర్నూల్ జులై 16 ( వార్తా వేదిక సూర్య ) :
నాగర్‌కర్నూల్ జిల్లాలో క్షేత్రస్థాయిలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ విద్యార్థులకు ఆధునిక, నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్రతిష్ఠాత్మక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ గురువారం ఉప్పునుంతల మండలంలోని రాయిచేడ్ గ్రామంలో క్షేత్రస్థాయిలో, నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, ప్రస్తుత దశ, ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.

నిర్మాణ స్థలానికి చేరుకున్న కలెక్టర్, పనులు జరుగుతున్న ప్రాంతాన్ని పూర్తిగా పరిశీలించి అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఆమోదించిన డిజైన్, మ్యాప్, సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగానే పనులు కొనసాగాలని స్పష్టం చేశారు. అనుమతులు పొందిన నమూనాలో ఎలాంటి మార్పులు చేయకుండా, నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా ప్రస్తుతం కొనసాగుతున్న బేస్‌మెంట్ పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించిన, పనుల వేగాన్ని మరింత పెంచాలని సూచించారు. నిర్మాణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన యంత్రాలు, నిర్మాణ సామగ్రి, కార్మికులను సమకూర్చి పనులను వేగవంతం కొనసాగించాలని, ప్రతి వారం పనుల పురోగతి స్పష్టంగా కనిపించేలా లక్ష్యాలను నిర్దేశించుకుని అమలు చేయాలని సూచించారు.

నిర్మాణ పనుల్లో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, భవనం ఎంతో కాలం పాటు విద్యార్థులకు ఉపయోగపడేలా ప్రతి దశలో ఇంజినీరింగ్ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, నాణ్యతలో ఏమాత్రం రాజీ పడవద్దని హెచ్చరించారు. నిర్మాణానికి వినియోగించే సిమెంట్, స్టీల్, కాంక్రీట్ తదితర సామగ్రి నాణ్యతను నిరంతరం పరీక్షిస్తూ పనులు కొనసాగించాలని నిర్మాణ ప్రాంగణంలో భద్రతా చర్యలను కూడా కచ్చితంగా అమలు చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు.



పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించిన కలెక్టర్, ప్రతి దశ పూర్తయిన వెంటనే నాణ్యతా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. నిర్మాణంలో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.

అచ్చంపేట నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడంలో ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కీలకంగా మారుతుందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు ఆధునిక తరగతి గదులు, వసతి గృహాలు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు, డైనింగ్ హాల్ తదితర సౌకర్యాలతో కూడిన సమగ్ర విద్యా వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించాలనే లక్ష్యంతోనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణాలను చేపట్టిందన్నారు.

నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల పురోగతిపై నిరంతరం సమీక్షలు నిర్వహిస్తామని, అలసత్వం లేదా నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై బాధ్యత నిర్ధారించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభివృద్ధి పనుల్లో వేగం, నాణ్యత రెండూ సమానంగా ఉండాలని, ప్రజాధనం వృథా కాకుండా ప్రతి రూపాయి ఫలితమిచ్చేలా అధికారులు పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట ఈడబ్ల్యూఐడిసి ఈఈ , అచ్చంపేట ఆర్డిఓ యాదగిరి, ఇంజనీరింగ్ అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను ఆపాలని ఆర్డీవోకి వినతి

నాగర్ కర్నూల్ జులై 16 ( వార్తా వేదిక సూర్య ) :
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో అర్చన మేడం మున్సిపాలిటీ మేనేజర్ వెంకటయ్య , తహసీల్దార్ కార్యాలయం ఇన్వార్డ్ లో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్ మాట్లాడుతూ నిషేధిత జాబితాలో ఉన్న, ప్రభుత్వ భూమి సర్వే.నెం. 367లో కొంతమంది ప్రయివేట్ వ్యక్తులు అనధికారిక అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారని, తక్షణమే అక్రమ నిర్మాణాలను ఆపాలని ఆర్డీవో దృష్టికి, మరియు మున్సిపల్ మేనేజర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. నాగర్ కర్నూల్ పట్టణ పరిధిలో ట్రాఫిక్ సమస్య ఉందనీ, ప్రభుత్వ స్థలాల్లో జీవనోపాధికోసం చిరు వ్యాపారాలు పెట్టుకున్న వారి తోపుడు బండ్లు, గుడిసెలను బుల్ డోజర్ లతో తొలగించిన మున్సిపాలిటీ కమిషనర్ మరియు అధికారులకు, అట్లాగే బస్టాండ్ దగ్గర బ్రతుకు వెళ్లదీస్తున్న వారి గూడారాలను ఖాళీ చేయించిన మున్సిపల్ కమిషనర్ మరియు అధికారులకు యి అక్రమ నిర్మాణాలు ఎందుకు కనబడటం లేదని నిలదీశారు. పట్టణ కేంద్రంలో బడా బాబులకు ఒక రూల్, బహుజనులకు మరో రూల్ ఉంటుందా అనీ మండిపడ్డారు. ప్రజలు అధికారులను ఏమైనా అడిగితే ఇలా రూల్ ఉంటుందా అనీ ప్రజల్ని



తిరిగి ప్రశ్నిస్తున్న అధికారులకు నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడాలని తెలియదా అనీ ప్రశ్నించ్చారు. త్వరలో అన్ని రాజకీయ, సామాజిక, ప్రజా సంఘాల నాయకులను కలుపుకొని అఖిలపక్షం ఏర్పాటుచేసి అక్రమ నిర్మాణాన్ని ఆపేందుకు భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. అట్లాగే న్యాయ పరంగా కూడా పోరాడుతుమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ తాడూర్ మండల అధ్యక్షులు జన్ను ఆంజనేయులు, నాయకులు మధు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జూలై 27న "ఛలో పార్లమెంట్

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 16 (వార్త వేదిక సూర్య ):
జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ జర్నలిస్టుల ఛలో పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కో-కన్వీనర్లు మంగళగిరి యాదగిరి, డా. బండి విజయ్ కుమార్ తెలిపారు.


గురువారం మహబూబ్‌నగర్‌లోని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా జర్నలిస్టుల పెండింగ్ డిమాండ్ల సాధన కోసం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు.

జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్‌ల పునరుద్ధరణ, జర్నలిస్టుల రక్షణ చట్టం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, నేషనల్ మీడియా కమిషన్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాకు పూర్తి స్థాయి చట్టబద్ధత వంటి ప్రధాన డిమాండ్లతో జంతర్ మంతర్‌లో ఒకరోజు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులకు వినతిపత్రాలు సమర్పించనున్నట్లు వెల్లడించారు.

కోవిడ్ సమయంలో నిలిపివేసిన జర్నలిస్టుల 50 శాతం రైల్వే ప్రయాణ రాయితీ ని ఇప్పటివరకు పునరుద్ధరించకపోవడంతో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అలాగే మీడియా రంగం విస్తరణ నేపథ్యంలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో నేషనల్ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులు, హత్యలు, అక్రమ కేసులను అరికట్టేందుకు జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జాతీయ స్థాయిలో రిటైర్డ్ జర్నలిస్టులకు ఏకరీతి పెన్షన్ విధానం అమలు చేయాలని, అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని "ఛలో పార్లమెంట్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గండీటి నరసింహ, జిల్లా కార్యదర్శి ఎం. గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు పానుగంటి సురేందర్, ఖాజా మైనోద్దీన్, శ్యాముల్ సుందరాచారి, ఆర్.కే. శ్రీనివాస్ గౌడ్, గంజి శ్రీనివాస్, మ్యాతరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్



## నియోజకవర్గ అభివృద్ధిపై కలెక్టర్‌తో ఎమ్మెల్యే భేటీ

మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 16 (వార్త వేదిక సూర్య ):
మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌ను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ మరియు బ్రహ్మోస్ ప్రాజెక్ట్ కు సంబంధించిన పలు అంశాలపై సమీక్షించి, అభివృద్ధి పనులు వేగవంతం చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.

అనంతరం విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయంలో ఎస్ఈ, డీఈ, ఏడీఈ తదితర అధికారులతో సమావేశమయ్యారు. నియోజకవర్గంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ట్రాన్స్‌ఫార్మర్లు మరియు ఇతర విద్యుత్ ఉపకరణాల కోసం ప్రపోజల్స్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అధికారులను కోరారు.

## చిట్యాల గ్రామాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

వనపర్తి జులై 16 ( వార్తా వేదిక సూర్య ) :



వనపర్తి మండలంలోని చిట్యాల గ్రామంలో జిల్లా అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ గురువారం పర్యటించారు. గ్రామంలో కొనసాగు తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, ఆన్లైన్ డేటా నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ఆయన మాట్లాడుతూ.. ఓటర్ల ద్వార సేకరించిన ఫారాల వివరాలను రోజువారీగా ఆలస్యం లేకుండా ఆన్లైన్లో నమోదు చేసి, పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

వనపర్తి జులై 16 ( వార్తా వేదిక సూర్య ) :



విద్యార్థులు చట్టాలపై అవగాహనతో పాటు అప్రమత్తత పెంపొందించుకుని తమ భద్రతను తామే కాపాడుకోవాలని ఏహెచ్టోయూ ఎస్సై అంజద్ అన్నారు. గురువారం కొత్తకోట మండల కేంద్రంలో వనపర్తి షీ టీమ్, ఏహెచ్టోయూ, భరోసా సెంటర్ సంయుక్తంగా కొత్తకోట ఈ-పబ్లిక్ స్కూల్లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నా× మాట్లాడుతూ.. విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

## మహిళలు స్వయం సమర్థులుగా ఎదగాలి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 16 (వార్త వేదిక సూర్య ):



మహిళలు ఆర్థికంగా, సామాజికంగా స్వయం సమర్థులుగా ఎదిగి ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. మహబూబ్ నగర్ నగరంలోని మెప్మా కార్యాలయం, "మహబూబ్‌నగర్ ఫస్ట్" శిక్షణ కేంద్రంలో నిర్వహించిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో ఆయన పాల్గొని శిక్షణ పొందుతున్న మహిళలకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రస్తుతం 16 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరికీ కంప్యూటర్ పరిజ్ఞానం అత్యంత అవసరమని పేర్కొన్నారు. సెట్విన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాల ద్వారా యువత, మహిళలు ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చన్నారు. నైపుణ్యాలు ఉన్న వారికే దేశంలోనే కాకుండా జపాన్, కొరియా వంటి విదేశాల్లో కూడా మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు పొందేందుకు సాంకేతిక నైపుణ్యాలు, ఇంగ్లీష్‌పై పట్టు, పత్రికలు చదివే అలవాటు అవసరమని సూచించారు. మహిళలు ఉద్యోగాలకే పరిమితం కాకుండా వ్యాపారవేత్తలుగా కూడా ఎదగాలని, మహిళా సూపర్ మార్కెట్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. యువతకు కంప్యూటర్ కోర్సులు, ప్రాక్టికల్ ట్రైనింగ్, కెరీర్ గైడెన్స్ ఎంతో అవసరమని, అబ్బాయిలు, అమ్మాయిలు సమానంగా శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొని నెట్‌వర్కింగ్, సాఫ్ట్‌వేర్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు యువత భవిష్యత్తును బలోపేతం చేస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మహబూబ్‌నగర్‌ఫస్ట్ కోఆర్డినేటర్ నిజలింగప్ప పాల్గొన్నారు.

## ప్రపంచ పాముల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు

మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 16 (వార్త వేదిక సూర్య ):
ప్రపంచ పాముల దినోత్సవాన్ని పురస్కరించుకుని జడ్చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పాముల సంరక్షణ, పర్యావరణంలో వాటి ప్రాధాన్యతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డా. బి. సదాశివయ్య మాట్లాడుతూ పాములు ప్రకృతి సమతుల్యతను కాపాడే కీలక జీవులని తెలిపారు. వ్యవసాయ పంటలకు నష్టం కలిగించే ఎలుకల సంఖ్యను నియంత్రించడం ద్వారా రైతులకు మేలు చేస్తాయని, జీవవైవిధ్య పరిరక్షణలో వాటి పాత్ర ఎంతో ముఖ్యమని వివరించారు. భయం, అపోహలు, మూఢనమ్మకాల కారణంగా ఇప్పటికీ పాములను అనవసరంగా చంపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పాములను విషసహిత, అర్ధవిషసహిత, విషరహిత అనే మూడు వర్గాలుగా గుర్తిస్తారని, వీటిలో అత్యధికంగా విషరహిత పాములే ఉంటాయని చెప్పారు. పాముల గుర్తింపు, విషపూరిత--విషరహిత పాముల మధ్య తేడాలు, పాముకాటు నివారణ, ప్రథమ చికిత్స, పర్యావరణంలో పాముల ప్రాధాన్యత వంటి అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు.

# సంగారెడ్డిలో జగన్నాథ రథ యాత్రను ప్రారంభించిన జగ్గారెడ్డి

- సంగారెడ్డి పట్టణంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో వైభవంగా జగన్నాథ రథయాత్ర
- సంగారెడ్డి కొత్త బస్టాండ్ నుండి పిఎస్సార్ గార్డెన్ వరకు సాగిన యాత్ర
- భజనలు, కోలాటాలతో భక్తిపారవశ్యంలో మునిగిన సంగారెడ్డి పురవీధులు





**సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి, జులై 16:** అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పూజలు నిర్వహించి రథయాత్రను ఘనంగా ప్రారంభించారు. ఈ రథయాత్ర సంగారెడ్డి కొత్త బస్టాండ్ నుండి ప్రారంభమై, పట్టణ పురవీధుల గుండా పిఎస్సార్ గార్డెన్ వరకు సాగింది. రథం కదిలిన వెంబడి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని 'జగన్నాథ్ కీ జై' అంటూ హరినామ స్మరణ చేశారు. యాత్ర పొడవునా భక్తులు చేసిన భజనలు,ఆధ్యాత్మిక నాట్యాలు, సంకీర్తనలతో పట్టణ వీధులన్నీ భక్తిపారవశ్యంతో మారుమోగాయి. ముఖ్యంగా మహిళా భక్తులు సాంప్రదాయ దుస్తులలో ప్రదర్శించిన కోలాట నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, వీక్షకులను అలరించాయి. భక్తులకు ఎక్కడికక్కడ ఇస్కాన్ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా సంగారెడ్డి పట్టణంలో జగన్నాథ రథయాత్రను నిరంతరాయంగా నిర్వహిస్తూ, ఆధ్యాత్మికతను పెంపొందిస్తున్న ఇస్కాన్ స్థానిక శాఖ ప్రతినిధులను జగ్గారెడ్డి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన స్వయంగా భక్తి పాటలు పాడుతూ భక్తులలో సరికొత్త ఉత్సాహాన్ని నింపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, ప్రముఖ నాయకులు కూన సంతోష్, సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, ఇస్కాన్ ప్రతినిధులు మరియు పట్టణ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## ఎఫెలుయింట్ ట్రీట్మెంట్ వాటర్ ప్లాంట్‌ను సందర్శించి ప్రముఖులు



**రామన్నపేట జులై 16 (వార్త వేదిక సూర్య ):** సిరిపురం గ్రామ లో డిపార్ట్మెంట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ గవర్నమెంట్ అఫ్ ఇండియా ద్వారా నిర్మాణం చేసిన ఎఫెలుయింట్ ట్రీట్మెంట్ వాటర్ ప్లాంట్ ను గురువారం రోజున జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరెడ్డి మరియు జూ×= శాస్త్రవేత్తలు సందర్శించడం జరిగింది. చేనేత రంగులుఅద్దకం నీరు మరియు డ్రైనేజీ మురికి నీటిని ని శుద్ధి చేసి రోజు వారి వాడుక కొరకు నిర్మాణం చేసినఫిల్టర్ ప్లాంట్ యొక్క టెక్నాలజీ ని వివరాలు తెలుసుకుని త్వరలో గ్రామ పంచాయతీ కి అప్పగింత పనుల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి , ఉపసర్పంచ్ ఎం. అనూష రమేష్ , మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మి నర్సు ,వార్డు సభ్యులు మరియు అధికార్లు మండల అభివృద్ధి అధికారి ఆ. రాములు , డివిజన్ పంచాయతీ అధికారి ప్రతాప్ నాయక్ , చేనేత సొసైటీ ఉపాధ్యక్షులు మరియు మెంబెర్స్ హాజరువడం జరిగింది.

## సంగారెడ్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో టైప్ రైటింగ్ పరీక్షలు



**సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య జులై 16 :** టి.టి.ఎస్.సి.ఐ.ఎ. తెలంగాణ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. కృష్ణమూర్తి ఈ నెల 17, 18 తేదీల్లో టైప్ రైటింగ్ పరీక్షలు రెండు రోజుల పాటు సంగారెడ్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఇస్మాయిల్ ఖాన్‌పేట్ సమీపంలో ఉదయం 8:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించ బడతాయని పేర్కొన్నారు. రోజుకు నాలుగు బ్యాచ్‌ల చొప్పున పరీక్షలు నిర్వహించనున్నట్లు బి.కృష్ణమూర్తి తెలిపారు. టైప్ రైటింగ్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు తమకు కేటాయించిన సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకుని పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసుకోవాలని బి. కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలి

- పల్లగొర్ల మోడీరాందేవ్



**రామన్నపేట జులై 16( వార్త వేదిక సూర్య ) :** విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని, జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాక్ట్ రద్దు చేయాలని వేల మంది విద్యార్థులతో రామన్నపేటలో మహా ధర్నాలో నాయకులకు పోలీసులకు వాగ్వాదం తదినంతరం శాంతియుతంగా ధర్నా ముగించారు .బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎం పి ఆర్.కృష్ణన్న, బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ ఆదేశం అనుసారం రామన్నపేట సుభాష్ సెంటర్లో మహాధర్నా రాస్తారోకో చేసి, అనంతరం విద్యార్థులతో వారు మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన 10 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుందని, ప్రభుత్వం, విద్యార్థులకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాత్రను రద్దు చేయాలన్నారు. విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేసి , పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలని, విద్యాశాఖ మంత్రిని నియమించి వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని,వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి గాంధీ విగ్రహాలు పెట్టడానికి,మూసి సుందరీకరణ ఫోర్త్ సిటీకి లక్షల కోట్లు ఉంటాయని,విద్యార్థులకు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉండవని , ప్రభుత్వం స్కాలర్షిప్లు ఇవ్వక విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారని,కాలేజ్ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్న ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చెలమతనం లేదన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందని అన్నారు.ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలని,సంక్షేమ హాస్టల్లకు సొంతభవనాలు నిర్మించాలని, అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలని, మెస్ చార్జీలు పెంచాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి విద్యారంగానికి నిధులు కేటాయించాలని లేనియెడల పెద్ద ఎత్తున వీూ ఆర్ కృష్ణన్ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీజేవైఎం కార్యదర్శి అక్కెనపల్లి సైదులు, బిజెపి కార్యవర్గ సభ్యులు పల్లపు దుర్గయ్య, టిఆర్ఎస్ నాయకులు సురేష్, మనీష్, అనిత, లింగస్వామి, వినయ్, వెంకట్, భాస్కర్, రమాదేవి, ఉషశ్రీ, ఉదయ్ శ్రీ, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు అండగా బీఆర్ఎస్

- పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సునీత



**మోటకొండూరు,జులై 16(వార్త వేధిక సూర్య):–** ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గురువారం మోటకొండూరు మండలంలో పర్యటించారు. మండలంలోని ముత్తిరెడ్డిగూడెం, తెర్యాల గ్రామాల్లో పలు బాధిత కుటుంబాలను ఆమె కలిసి పరామర్శించారు.మండలంలోని ముత్తిరెడ్డిగూడెం మాజీ సర్పంచ్ ఆడెపు విజయ భర్త ఆడెపు స్వామి ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి కాలికి శస్త్రచికిత్స చేయించుకున్నారు. ప్రస్తుతం తమ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను సునీత పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే, తెర్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకుడు పంజాల సాయి కిరణ్ గౌడ్ తండ్రి పంజాల బిక్షపతి గురువారం ఉదయం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సునీత వారి నివాసానికి చేరుకుని, బిక్షపతి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కే కే కమిటీకి రేపు ఉద్యమకారులు హాజరు కావాలి



**రామన్నపేట జులై 16( వార్తా వేదిక సూర్య) :**ఉద్యమ కారుల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన కే కే కమిటీకి రేపు అనగా ది. 17. 07. 26 న హైదరాబాద్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా లోని ఉద్యమకారులు హాజరు కావాలని ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్ జిల్లా నాయకులు బొడ్డుపల్లి లింగయ్య నోముల శంకర్ లు కోరారు.రేపు హైదరాబాద్ లో సెక్రటేరియట్ ముందు గల అమర జ్యోతి భవనంలో ఉమ్మడి వరంగల్ ,కమ్మం ,నల్లగొండ జిల్లాలకు సంబంధించిన ఉద్యమ కారులతో కే కే కమిటీ బృందం సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. కమిటీకి మన సలహాలు ,సూచనలు ఇవ్వాల్సిన అవసరం ఉన్నది. మన ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి ఉద్యమకారులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు.

## బాలికల సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి




**మోత్కూరు , జూలై 16 ( వార్త వేదిక సూర్య):** బాలికల సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని మోత్కూరు ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల పాఠశాలలో మహిళల, బాలికల హక్కులు, చట్టాలు, బాధ్యతలు,భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బాల్య వివాహాల వల్లే జరిగే అనర్థాలు, చట్టపరంగా తీసుకొనే అంశాలపై వివరించారు. బాలికలు రక్షణ పొందెందుకు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098ను సంప్రదించవచ్చన్నారు. ఫోక్స్ చట్టం నిర్భయ కేసులపై షీ టీమ్స్ కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. యువతి, యువకుల మొబైల్ ఫోన్ల వినియోగంపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని కోరారు ఆడపిల్లలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించి, మహిళల స్వేచ్ఛకు ప్రాధాన్యతనిచ్చి భరోసా కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆడపిల్లల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపడుతుందని. తెలిపారు. కార్యక్రమంలో, ఎస్సై సతీష్ , ఏఎస్ఐ వెంకన్న , , ఎస్ ఓ యాదమ్మ, ఉపాధ్యాయులు సుజాత, మౌనిక, లక్ష్మీబాయి ,లక్ష్మీదేవి, అనిత పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వెంటనే ఏకరూప దుస్తులు అందించాలి

- మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి
- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య





**రామన్నపేట జులై 16( వార్తా వేదిక సూర్య)** : పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు (యూనిఫారాలు) అందించకపోవడం అత్యంత నిర్లక్ష్యానికి నిదర్శనమని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇస్కిల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు సమయానికి యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు, ఇతర అవసరమైన సామగ్రిని అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. రెండు నెలలు పూర్తవుతున్నా విద్యార్థులకు యూనిఫారాలు అందకపోవడం వల్ల తల్లిదండ్రులు ఆర్థిక భారం మోయాల్సి వస్తోందని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని, ప్రతి విద్యార్థికి పౌష్టికాహారం అందేలా మెనూను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గుడ్లు, పండ్లు, ఆకుకూరలు, పప్పు, పాలు వంటి పోషకాహార పదార్థాలను ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం అందించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని వారు కోరారు. సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగిస్తే రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,వ్యకాస నాయకులు బల్గురి అంజయ్య,రైతు సంఘం మండల కార్యదర్శి, మాజీ సర్పంచ్ గన్నెబోయిన విజయభాస్కర్, సీఐటీయు మండల కార్యదర్శి గొరిగే సోములు నాయకులు గంటెపాక శివ కుమార్,మేడబోయిన శ్రీనివాస్,నీల ఐలయ్య,అప్పం సురేందర్, పల్లె సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఆహార భద్రత చట్ట సవరణను విరమించుకోవాలి

- సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు



**మోత్కూరు, జూలై 16 ( వార్త వేదిక సూర్య):** జాతీయ ఆహార భద్రత చట్టంలో చట్టసవరణ చేసి అంత్యోదయ, అన్నయోజన ద్వారా పేదలు వికలాంగులు పొందుతున్న 35 కేజీల బియ్యాన్ని తగ్గించాలనే ఆలోచనను, అంత్యోదయ రేషన్ కార్డులను రద్దు చేయాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ సమావేశం వెండి యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఇప్పటికే చాలామంది ప్రజలు ప్రజా పంపిణి వ్యవస్థకు దూరంగా ఉన్నారని,అర్హులను గుర్తించి సంఖ్యను పెంచాల్సిన కేంద్ర ప్రభుత్వం,దానిని తగ్గించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. జాతీయ సమగ్ర కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం దేశంలో పేదరికంలో పిల్లలు ఎదుగుదల,తక్కువ బరువుతో,రక్తహీనతతో బాధపడుతున్నారని, ఇలాంటి పరిస్థితిలో ఆహార భద్రతను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం చట్టాన్ని బలహీన పర్చడం సరికాదన్నారు. ప్రస్తుతం అంత్యోదయ అన్నయోజన క్రింద నిరుపేదలకు వికలాంగుల కుటుంబాలకు ప్రతి నెల 35 కిలోల బియ్యం అందుతున్నాయని, దానిని మార్చి ప్రతి వ్యక్తికి 7 కిలోల చొప్పున ఇవ్వాలనే ప్రతిపాదన వల్ల పేదకుటుంబాలు వికలాంగుల కుటుంబాలు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని గొప్పలు చెపుతున్న మోడీ ప్రభుత్వం, ఆహార భద్రత చట్టానికి ఎందుకు సవరణ చేస్తుందని ప్రశ్నించారు. పేదలు వికలాంగులు పెరిగిన ధరలు, మందులు తదితర అవసరాల ఖర్చులు భరిస్తున్న నేపథ్యంలో అంత్యోదయ పథకం వారికీ ఎంతో ప్రయోజనకరంగా ఉందని, ఈ ప్రయోజనం తగ్గించడం ద్వారా పేదల కడుపు కొట్టడమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సవరణ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, జాతీయ పోషకాహార భద్రత చట్టాన్ని బలోపతం చేయాలన్నారు. వికలాంగులకు పేదకుటుంబాలకు 35కిలోల బియ్యాని కొనసాగిస్తూ, తీవ్రవైకల్యం ఉన్నవారికి ఇంటి వద్దనే రేషన్ పంపిణి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్,శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, కొంపల్లి గంగయ్య, దడిపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన వలిగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గం



**వలిగొండ జులై 16 (వార్తా వేదిక సూర్య) :** వలిగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గం ఈరోజు అధికారికంగా కొలువుదీరింది.

నూతన చైర్మన్‌గా గరిసె రవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వైస్ చైర్మన్‌గా జక్క జంగారెడ్డి, డైరెక్టర్లుగా బత్తిని లింగమ్మ, యెమ్మే మల్లేశం, బూడిద పద్మ, కట్ట లింగస్వామి,గూడూరు మోహన్ రెడ్డి,వనగంటి జహంగీర్,బుగ్గ బీరప్ప, కాలకూరి చంద్రయ్య, బర్ల నర్సింహ,బంగారి మహిపాల్, వనం నర్సింహలు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ గరిసె రవి మాట్లాడుతూ, భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తమపై ఉంచిన విశ్వాసానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని పేర్కొన్నారు. రైతులకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందిస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 58 || శుక్రవారం || జులై 17, 2026




# సంగెం హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనుల ప్రారంభం

**వలిగొండ: జులై 16 ( వార్తా వేదిక సూర్య)** వలిగొండ మండలం సంగెం--బోలేపల్లి గ్రామాల మధ్య మూసి నదిపై నిర్మించనున్న సంగెం హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులను భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. పనులు ప్రారంభించే ముందు భీమలింగం కట్ట వద్ద శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యేగా ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఈ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే సంగెం, బోలేపల్లి గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అన్ని కాలాల్లో సురక్షితమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. సుమారు రూ.50కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ బ్రిడ్జికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి పరిపాలనా ఆమోదం తెలుపుతూ నిధులు మంజూరు చేశారని, రాష్ట్ర రోడ్లు & భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు ప్రత్యేక చొరవతో పనులు ప్రారంభమయ్యేలా సహకరించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఆర్‌డబి సరితారాణి, భువనగిరి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# మహిళా సంఘాలకు ఘనంగా ఇందిరమ్మ చీరాల పంపిణీ

**భువనగిరి టౌన్ జూలై 16 వార్త వేదిక సూర్య :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భువనగిరి పురపాలక సంఘ పరిధిలోని మహిళా సంఘాలలోని మహిళలకు ఇందిరమ్మ చీరాల పంపిణీ కార్యక్రమం గురువారం ఎం ఎన్ ఆర్ గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ఇందిరమ్మ చీరాల పంపిణీ కూడా అందులో భాగమేనని, మహిళా సంఘాలకు ఆర్థిక చేయూత, వడ్డీలేని రుణాలు, స్వయం ఉపాధి అవకాశాలు, వ్యాపారాభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తూ మహిళలను స్వావలంబన దిశగా తీసుకెళ్తోందన్నారు. అలాగే ఇందిరా మహిళా శక్తి, మహాలక్ష్మి, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి ప్రజాపాలన హామీలను ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తోందని పేర్కొన్నారు తెలిపారు. పండుగ వాతావరణంలో ప్రతి మహిళకు కొత్త చీర అందించడమే ఈ పథకం ఉద్దేశ్యమని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ, భువనగిరి పురపాలక సంఘ పరిధిలోని అన్ని మహిళా సంఘాల సభ్యులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చీరలు అందజేస్తున్నామని, ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ముఖ్యంగా మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, మహిళా స్వయం సహాయక సంఘాలను (ఎస్‌హెచ్‌జి) మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ అడిషనల్ కలెక్టర్ భాస్కర రావు ఙూూ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ , భువనగిరి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేఖా--బాబురావు . మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి , శ్రీయుత భువనగిరి రాజూ చైర్మన్ కొండల్ రెడ్డి , కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# బెస్ట్ అవైలబుల్ స్కీమ్‌లో ఎంపికైన విద్యార్థులకు న్యాయం చేయాలి

**మోత్కూరు, జూలై 16 ( వార్త వేదిక సూర్య):** బెస్ట్ అవైలబుల్ స్కీమ్ లో అప్లై చేసుకున్న విద్యార్థులకు న్యాయం చేయాలని ఆ స్కీం క్రింద దరఖాస్తు చేసుకున్న మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన ఓ విద్యార్థి తండ్రి తౌంట యాదగిరి అన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కి ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ క్రింద ఒకటవ తరగతి నుంచి దళిత విద్యార్థులకు ఉచిత ప్రవేశాలకు అవకాశం కల్పిస్తున్న నేపథ్యంలో తమ విద్యార్థిని ఈ స్కీం కు దరఖాస్తు చేసుకున్న నెల రోజులు దాటుతున్న ఇంకా స్పష్టత లేదన్నారు. ఈ స్కీం కింద ఎంపిక విద్యార్థులను స్థానిక సేక్రెట్ హార్ట్ ఉన్నత పాఠశాలను నిర్వాహకులను అడుగగా గత రెండు సంవత్సరాల నుండి విద్యార్థులకు సంబంధించిన నిధులు బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదని అందుకే ఐదవ తరగతి విద్యార్థులు చేర్చుకునే అవకాశం లేదంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తానని తెలియజేసినట్లు యాదగిరి తెలిపారు.



# ప్రజలకు అందిస్తున్న సేవలు సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

**- అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ**

**మోత్కూరు, జూలై 16 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు పోలీస్ స్టేషన్ కు వివిధ సమస్యలపై ప్రజలకు అందిస్తున్న సేవలు పరిపాలన, నిర్మాణం మరింత సమర్థ వంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ లక్ష్మి నారాయణ అధికారులకు ఆదేశించారు. గురువారం మోత్కూరు పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ పై భాగం అక్కడక్కడ డ్యామేజ్ ఉందని, ఆయా ప్రాంతాలలో మరమ్మతులు చేయించాలని సి.ఐ. కి సూచించారు. తాను కూడా మరమ్మతులు చేయించుటకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని పేర్కొన్నారు. పాత వాహనాలకు ఎఫ్ ఐ ఆర్ నెంబర్లు వేయాలని, రోడ్డు ప్రమాదం సంబంధించిన వాహనాలను కోర్టు ద్వారా తెలుసుకొని వారి వాహనాలను అప్పజెప్పేలా చొరవ చూపాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. గంజాయి ఎవరి దగ్గరైనా దొరికితే వారిని వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ పంపాలన్నారు. నిందితుల వద్ద ఫింగర్ ప్రింట్స్ తీసుకోవాలని, అప్పుడే వారి వెన్నులో భయం మొదలవుతుందన్నారు. జిల్లాలో దొంగతనాలు నక్షత్ర ప్రభావం ఏమాత్రం లేదని,గంజాయి కూడా అక్కడక్కడ కనిపిస్తుందని, వాటిని కూకటి వేళ్లతో పేకలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై కొంపల్లి సతీష్ ఉన్నారు.



# అనుమతి లేకుండా పాఠశాల ఆవరణంలోనే హాస్టల్ ప్రైవేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

**మోత్కూరు, జూలై 16 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో సేయింట్ ఆన్స్, అక్షర, లిటిల్ ఫ్లవర్, సాయి చైతన్య ఉన్నత పాఠశాలల ప్రైవేట్ యాజమాన్యాలు హాస్టల్ నడుపుటకు పర్మిషన్ లేకుండా అక్రమంగా ఒకే బిల్డింగ్ లో బాల,బాలికలకుహాస్టళ్ళలను నిర్వహిస్తున్నారని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్ ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ ఆరోపించారు..గురువారం స్థానిక కె.ఆర్. భవనంలో ఏఐఎస్ఎఫ్ మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఈ హాస్టల్ అక్రమంగా నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ హాస్టల్ అనుమతి లేని పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు జిట్ట గౌతమ్, వంశీకృష్ణ ,ఉప్పుల ప్రవీణ్ , చందు తదితరులు పాల్గొన్నారు



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**మోత్కూరు, జూలై 16 ( వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కల్పించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి, వైద్య సేవలు , పరిశుభ్రత,రోగులకు అందుతున్న సేవలపై సంబంధిత అధికారులను అడిగితెలుసుకున్నారు. ముందుగా ఇన్‌పేషెంట్ వార్డులను పరిశీలించిగా, వార్డుల్లోని బెడ్‌షీట్లు సరిగ్గా లేకపోవడం గమనించి సంబంధిత సూపర్‌వైజర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆసుపత్రిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, బెడ్‌షీట్లను ఎప్పటికప్పుడు మార్చి శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. బెడ్‌షీట్లు అపరిశుభ్రంగా ఉంటే రోగులు చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు ఎలా వస్తారు" అంటూ వైద్యులు, సిబ్బందిని ప్రశ్నించారు. ఆసుపత్రి ప్రాంగణం, వార్డులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు..ఆసుపత్రిలో ప్రతి రోజు ఎంతమంది ఓపీ రోగులు వస్తున్నారు, వారికి ఏయే మందులు అందిస్తున్నారు, అవసరమైన రక్త పరీక్షలు, ఇతర నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. రోగుల వివరాలు, చికిత్స, పరీక్షల సమాచారం అంతా ఈ-ఆరోగ్యం యాప్‌లో సకాలంలో నమోదు చేస్తున్నారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి వివరాన్ని తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు ఆదేశించారు.ఈ నెలలో ఎన్ని ప్రసవాలు ఉన్నాయో, గర్భిణీ స్త్రీలను ఏ విధంగా ట్రాక్ చేస్తున్నారని ఆరా తీశారు. ప్రసవాల సంఖ్యను ఆరాతీయగా గత సంవత్సరం 27, ఈ సంవత్సరం 23 ప్రసవాలు జరిగాయని పి.హెచ్.సి డాక్టర్ నిరోషా వివరించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎన్ని ప్రసవాలు జరిగాయి, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఎన్ని ప్రసవాలు జరిగాయనే వివరాలను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లిన గర్భిణీలు ఏ కారణాలతో వెళ్లారో కూడా ఆరా తీశారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు, అత్యవసర వైద్య సేవలు, అవసరమైన మందులు, పరీక్షలు, వైద్య సిబ్బంది తదితర అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ స్త్రీలు, ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం వైద్య సిబ్బంది బాధ్యతని అన్నారు .ఆసుపత్రి పరిసరాలలో ఉన్న మంచి నీటి ట్యాంక్ వృధాగా నీరు నిలిచి ఉండటంతో వెంటనే మున్సిపల్ కమిషనర్ గోలుకొండ నర్సయ్య కు ఫోన్ చేసి ట్యాంక్ ని,ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేయించాలని వాటర్ సంపు క్లీన్ చేసి వాడకంలోకి తీసుకవచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి నెలలో ఒక రోజు ప్రభుత్వ ఆసుపత్రిలో షెడ్యూల్ కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సంపు విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఎంపీడీవో బాలాజీ నాయక్ ను ఆదేశించారు ఆసుపత్రి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ పి.జ్యోతి, ఎంపీడీవో బాలాజీ నాయక్ పి. హెచ్. సి. డాక్టర్ నిరోషా, సూపర్వైజర్ ఊర్మిళ, స్టాఫ్ నర్స్ స్వాతి, ల్యాబ్ టెక్నీషియన్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# నిరు పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి



**మోత్కూరు/ అడ్డగూడూరు, జూలై 16 ( వార్త వేదిక సూర్య):** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఒక వరం లాంటిదని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన నాగులపల్లి బీరుమల్లు ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. నిరుపేద కుటుంబానికి చెందిన బీరుమల్లు విషయాన్ని సందీప్ రెడ్డి తెలుసకొని జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద దరఖాస్తు చేశారు. బీరుమల్లుకు రూ 35000 రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మంజూరైన చెక్కును గురువారం సందీప్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న అనేకమంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఆర్థిక భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు నాగులపల్లి రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పూలపల్లి రాజశేఖర్ రెడ్డి, స్థానికులు షేక్ సమీర్, సుతారపు నరేష్, ఆసర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల నిర్మాణాలను గడువులోగా పూర్తి చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**మోత్కూరు, జూలై 16( వార్త వేదిక సూర్య):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను గడువులోగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. గురువారం మండలంలోని అనాజిపురం గ్రామంలోని జంగాల కాలనీ లో గుడిసెలల్లో నివసిస్తున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరి ప్రక్రియలో భాగంగా గుడిసెలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కాలనీలో మొత్తం ఎన్ని గుడిసెలు ఉన్నాయో, వాటిలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ఎన్ని గుడిసెలు ఉన్నాయో అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గుడిసెలను కలెక్టర్ స్వయంగా పరిశీలించి, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి అర్హులైన లబ్ధిదారులందరికి ఇచ్చామన్నారు. అనంతరం మొదటి విడతలో మంజూరై ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించి ఎన్ని రోజులు అవుతుందో అని అడిగి తెలుసుకొని, పనులు ఏ దశలో ఉన్నాయో లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పూర్తయినంత వరకు బిల్లులు వచ్చాయా ,లేదా అని ఆరా తీశారు.ఇంటి నిర్మాణాలను నిర్దేశిత గడువులో పూర్తి చేసుకోవాలని మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేసి గృహప్రవేశాలు చేపట్టాలన్నారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇండ్లను నాణ్యతతో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తహాశీల్దార్ పి. జ్యోతి, ఎంపీడీవో బాలాజీ నాయక్ తదితరులు ఉన్నారు..











Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**